## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 42

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

18 అక్టోబర్ 2018, 08 సఫర్ 1440 హి.ఖ, 18 ఇఖా 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّهَا الَّذِیْنَ اٰمَنُوْا
كُلُوْا مِنْ طَیِّبٰتِ مَا رَزَقْنٰكُمْ
وَاشْكُرُوْا لِلّٰهِ اِنْ كُنْتُمْ اِیَّاهُ تَعْبُدُوْنَ

**"ఓ విశ్వాసులారా! మేము మీకు ప్రసాదించిన ఆహార పదార్థముల నుండి మంచి వాటినే తినుడు, మీరు అల్లాహ్‌నే ఆరాధించు వారే అయినచో అతనికి కృతజ్ఞతలు తెల్పుడు."** **(బఖరహ్ : 173)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఫాతిహా ఆధ్యాయపు గొప్ప ఉద్దేశములలో ఇహ్ దినస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్అమ్‌త అలైహిం అను దుఆ ఒకటి. ఏ విధముగానైతే ఇంజీల్‌లో రొట్టెల కోసం దుఆ చేయబడినదో అదే విధముగా ఈ దుఆలో అల్లాహ్‌తాలాను గత ప్రవక్తలకు సందేశహరులకు అనుగ్రహింపబడిన వరములన్నింటిని అనుగ్రహించమని వేడుకోవడం జరిగింది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

(అనువాదం) ఓ మరియం! నిశ్చయముగా నీవు సన్మార్గము నుండి దూరం చేయునట్టి గొప్ప దుష్కార్యమే చేసితివి గదా!. నీ తండ్రి దుష్టుడు కాడే. నీ తల్లి దుష్కార్యము చేసేది కాదే అని ప్రజలు ప్రశ్నించిరి. కాని దైవం తన దాసున్ని ఆయా ఆరోపణల నుండి విముక్తిడిని చేయును. మరల ఇట్లనెను. మేము ప్రజల కొరకు వారిని ఒక సంకేతముగా చేసి చూపెదము. ఈ కార్యచరణ ఆరంభములోనే నిర్ణయించబడినది. కావున అలానే జరుగవలసి యుండెను. వీరే మరియమ్మ కుమారుడైన ఏసు. వీరి విషయంలోనే ప్రజలు సంశయంను కలిగి యుండిరి. ఇదే వాస్తవము. ఇవన్నియు బరాహీనే అహ్మదియ్యా పంక్తులు. ఈ దైవవాణి కూడ వాస్తవానికి ఖుర్ఆన్ సూక్తియే. ఈ సూక్తి హజ్రత్ ఈసా మరియు వారి తల్లిని గూర్చి అవతరించబడింది. ఈ సూక్తులలో ఏ ఏసును ప్రజలు అధర్మ జన్మికుడని నిందించిరో అట్టి ఏసును గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచుండెను. మేము అతనిని ఒక సంకేతముగా ప్రవేశ పెట్టెదము. ఈ ఏసును గూర్చియే ప్రజలు వేచి యున్నారు. దైవ పంక్తులలో పేర్కొనబడిన మరియం మరియు ఏసును అనగా నేనే. మేము అతనిని ఒక చిహ్నముగా ప్రవేశపెట్టెదమని నా గురించియే ఇక్కడ తెలుపడం జరిగింది. అవతరించ వలసిన మరియమ్మ కుమారుడైన ఏసు ఇతడే. ఈ విషయములోనే ప్రజలు సంశయంలో గలరు. ఇదే సత్యము, అవతరించవలసి వారు కూడ వీరే. సంశయం అనేది కేవలం అర్థం చేసుకోకపోవడం వలనే ఏర్పడింది. అల్లాహ్ మహిమల ఆంతర్యమును అర్థం చేసుకోలేరు. వారు కేవలం రూపురేఖలు చూచుదురే గాని వాస్తవంపై వారికి ఏ మాత్రం అవగాహన లేదు.

మరల మీరు గుర్తుంచుకోవలసినదేమనగా ఫాతిహా ఆధ్యాయపు గొప్ప ఉద్దేశములలో **ఇహ్ దినస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్అమ్‌త అలైహిం** అను దుఆ ఒకటి. ఏ విధముగానైతే ఇంజీల్‌లో రొట్టెల కోసం దుఆ చేయబడినదో అదే విధముగా ఈ దుఆలో అల్లాహ్‌తాలాను గత ప్రవక్తలకు సందేశహరులకు అనుగ్రహింపబడిన వరములన్నింటిని అనుగ్రహించమని వేడుకోవడం జరిగింది. ఈ పోటాపోటి కూడ వీక్షించదగినది. ఏ విధముగానైతే మసీహ్ దుఆ స్వీకరించబడి క్రైస్తవులకు రొట్టెలకు చెందిన విస్తారమైన సామాగ్రి లభించినదో అదే విధముగా ఈ ఖుర్ఆన్ దుఆ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాధ్యమముగా స్వీకరించబడినందున అనేకమంది సజ్జన,పావనముసల్మానులు, ప్రత్యేకించి ప్రవక్తలను పరిపూర్ణముగా అనుసరించు మహానుభావులు ఇస్రాయిల్ సంతతికి వారసులుగా నిలిచినారు. వాస్తవానికి మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సమాజంలో అవతరించడం కూడ ఒక విధముగా ఈ దుఆ ఆమోద ఫలితమే. ఎందుకనగా గోప్యత దృష్ట్యా అనేక మంది సజ్జనులు, పుణ్యులు బనీ ఇస్రాయీల్ ప్రవక్తల పోలికలలో భాగస్వాములైనారు. కాని ఈ సమాజపు మసీహ్ మౌవూద్ బాహ్యాముగా దేవుని ఆదేశం మరియు అనుమతితో ఇస్రాయీలీ మసీహ్‌కు భిన్నముగా నిలబడడం జరిగింది. తద్వారా మూస్వీ మరియు ముహమ్మదీ పరంపరల పోలికలు సులువుగా అర్థమవును. అందువలనే ఈ మసీహ్‌ని మరియమ్మ కుమారుడితో అన్ని కోణాలలో పోల్చడం జరిగింది. చివరికి ఇబ్నే మరియంకు వచ్చిన కష్టాలు ఈ మసీహ్‌కు వచ్చునని తెలుపడం జరిగింది. మొదటి విషయమేమనగా మరియమ్మ కుమారుడైన ఏసు కేవలం దేవుడు పూరించడం వలన జన్మించెను. అదే విధముగా ఈ మసీహ్ కూడ తహరీమ్ ఆధ్యాయములో గల వాగ్దానమును అనుసరించి కేవలం దేవుడు పూరించడం వలనే మరియం లక్షణపు గర్భము నుండి జన్మించెను. మరల ఏ విధముగానైతే మరియమ్మ కుమారుడైన ఏసు జననం వలన ఒక అలజడి చెలరేగినదో, మరియు అంధత్వపు వ్యతిరేకులు మరియంను **లఖద్ జిఇతి షైఅన్ ఫరియ్యాన్** అని నిందించిరో, అదే విధముగా ఇక్కడ కూడ ప్రళయం సంభవించునంత అలజడులను సృష్టించారు. పైగా ఇస్రాయీలీ మరియం ప్రసవించిన సమయంలో వ్యతిరేకుల ఆరోపణలను ఖండిస్తూ దేవుడు **వలి నజ్అలహూ ఆయతన్ లిన్నాసి వ రహమతన్ మిన్నా వ కాన అమ్‌రన్ మఖ్జియ్యా** అని సమాధాన మిచ్చినట్లు, అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్యాలో తెల్పినట్లు నా విషయంలో కూడ అనగా కాకతాళీయమైన నా ఆధ్యాత్మిక ప్రసవ సమయంలో వ్యతిరేకులకు సమాధానమిచ్చెను. ఆపై మీరు మీ మోసకారితనంతో అతనిని నాశనం చేయలేరని, అతనిని నేను ప్రజల కొరకు ఒక సంకేతముగా నిలుపెదనని కూడ తెలిపెను. ఈ పరంపర ఇలా అనాధిగా కొనసాగుతూనే వస్తుంది.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 49-50)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (సవరణ తరువాత కిస్తియే నూహ్)

నేను ఎంతో ముందుచూపుతో మీకు తెలుపునదేమనగా, సర్వశక్తి వంతుడైన అల్లాహ్ వాగ్దానములు సత్యమైనవి. రాబోవు రోజులు కూడ వచ్చినట్లుగానే నాకు గోచరిస్తున్నవి. ఏ విధముగానైన ప్రజలను ఈ ప్లేగ్ వ్యాధి నుండి కాపాడాలని మన ఆంగ్లేయ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే విషయం కూడ నాకు అర్థమైనది. ఒకవేళ ఈ ప్లేగ్ వ్యాధి నుండి కాపాడుటకు ఈ టీకాలు కాకుండా మరేదైన అధునాతనమైన మందులు వెలుగులోకి వచ్చినచో ఈ ప్రభుత్వం వాటిని కూడ సంతోషముగా ఆహ్వానిస్తుంది. ఈ క్రమములో అల్లాహ్ తాలా నాకు తెల్పిన విధానం కూడ ఈ ప్రభుత్వ విధానలకు భిన్నమైనది కాదు. నేటికి ఇరవై సంవత్సరాల క్రితమే ఈ భయంకరమైన వ్యాధిని గూర్చి నా రచనలో భాగమైన బరాహీనే అహ్మదియ్యలో భవిష్యవాణి రూపంలో పొందు పర్చబడింది. ఈ జమాఅత్ కొరకు అనేక శుభములు కలుగునను వాగ్దానము కూడ అందులో గలదు. ఇందుకోసం బరాహీనే అహ్మదియ్యలోని 518, 519 పుటలను చూడవచ్చును. ఇదియే గాకుండా అల్లాహ్ తాలా ముందు అతని అవతారుని ముందు ఎలాంటి గర్వమును ప్రదర్శించకుండా నా నాలుగు గోడల మధ్య ఉన్నటువంటి స్వచ్ఛమైన జనులను ఈ ప్లేగ్ వ్యాధి నుండి రక్షించెదనని ఎంతో బలముగా అల్లాహ్ తాలా నాకు భవిష్యవాణి రూపంలో తెలిపెను. ప్రత్యేకించి, ఇతరుల కన్న ఈ జమాఅత్‌పై అతడు చాలా ప్రత్యేక అనుగ్రహమును చూపును. ఒకవేళ ఒకరు బలహీన విశ్వాసం వలన, లేదా మరేదైన చేయరాని పని చేసినచో లేదా అతని మరణం నిర్ణయించి ఉన్నచో లేదా అల్లాహ్ తాలా దృష్టిలో ఉన్నటువంటి మరేదైన ఇతర కారణముల వలన పొరపాటున ఈ జమాఅత్ సభ్యులలో ఒకరిద్దరు ప్లేగ్ వ్యాధికి గురై మరణించినచో ఈ మరణాలు లెక్కింపులోకి రావు. ఎందుకనగా పోటిలో అధిక శాతంను చూడడం జరుగుతుంది. ప్రభుత్వం కూడ ప్రత్యేకముగా పరిశీలించి చూసి ఇచ్చిన నివేదిక కూడ ఇందుకు అనుగుణముగానే ఉన్నది. అనగా టీకా వేయించుకున్నవారు ఇతరుల కన్న తక్కువగా చనిపోతారు. ఏ విధముగానైతే ఒకటి రెండు మరణాలు టీకా ప్రాధాన్యతను తగ్గించలేవో అదే విధముగా ఈ సంకేతములో ఇతర ప్రాంతాల కన్న ఖాదియాన్‌లో చాలా తక్కువగా ప్లేగ్ వ్యాధికి బాధితులైనచో, లేదా ఈ జమాఅత్ సభ్యులలో అక్కడక్కడ ఒకరిద్దరు మృతి చెందినచో ఈ సంకేతము విలువకూడ ఏ మాత్రం తగ్గదు. అల్లాహ్ తాలా పవిత్ర వాక్కుల నుండి వెలువడిన ఈ పదాలను నిబంధనలను అనుసరించి భవిష్యవాణి రూపంలో పొందుపర్చడం జరిగింది. ఆకాశ వాగ్దానాల పట్ల ముందుగానే హేళన చేయడం వివేకవంతుడి లక్షణం కాదు. ఇవి దేవుని వాక్కులు గాని జోతిష్యుని మాటలు కావు. ఇది తేజస్సుభరితమైన చెలిమ నుండి వెలువడినది కాని అంధాకారపు కోణాలలో నుండి కాదు. ఇది ప్లేగ్ వ్యాధిని సృష్టించి, దానిని రూపుమాపు శక్తి గల సృష్టికర్త వాక్కు. టీకాలు వేయించుకున్న వారి కన్న ఎక్కువ ఆరోగ్యముగా, సురక్షితముగా ఈ ప్రజలు ఉండడానికి గల కారణమేమిటని మన ప్రభుత్వం కూడ ఆ సమయంలో నిరభ్యంతరముగా ఆశ్చర్యమును వ్యక్తపర్చును, ఈ భవిష్యవాణిని గౌరవించును. వాస్తవానికి గత 20 నుండి 22 సంవత్సరాలుగా ప్రాచుర్యం పొందిన ఈ భవిష్యవాణి ఒకవేళ వెలుగులోకి రానిచో నేను దేవుని నుండి వచ్చినవాడిని కాదని స్వీకరించెదనని మీకు నిజముగా తెల్పుచున్నాను. నా ఇంటి నలుగోడల మధ్య ఉన్నటు వంటి స్వచ్ఛమైన ప్రజలు ఈ మరణ వ్యాధి నుండి సురక్షితముగా ఉంటారనునదే నా సత్యమునకు నిదర్శనము. అంతేగాకా నా జమాఅత్ ప్రజలందరు ఇతరుల కన్న ఎక్కువగా ప్లేగ్ వ్యాధి నుండి రక్షించబడుదురు. వారిలో ఉన్నటువంటి సు:ఖ శాంతులు ఇతర వర్గీయులలో మరెక్కడా కనిపించవు. ఖాదియాన్‌లో వినాశనంను సృష్టించు ప్లేగ్ వ్యాధి వ్యాపించదు. కేవలం నామ మాత్రముగానే ఆనవాలు కనిపించవచ్చును. ఈ ప్రజలు నిర్మల హృదయులైనచో, సృష్టికర్తకు భయపడినచో ఎంత బాగుండును, అందరు రక్షించబడేవారు. ఎందుకనగా ధార్మిక విభేదాల వలన ప్రపంచములో ఎవరిని శిక్షించడం జరుగదు. ఇందుకు శిక్షలు పరలోకము నందు ఉండును. ప్రపంచములో కేవలం దుష్టత్వము, దురాచారములు, మితిమీరిన పాపముల వలనే శిక్షింప బడుదురు. మసీహ్ మౌవూద్ కాలంలో ప్లేగ్ వ్యాధి వ్యాపించునని పవిత్ర ఖుర్ఆన్‌లోనే గాకుండా తౌరాత్‌కు చెందిన కొన్ని పత్రాలలో స్పష్టముగా గలదు. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం కూడ ఇంజీల్‌లో ఈ సంకేతమును ప్రస్తావించడం జరిగింది. ప్రవక్తల భవిష్యవాణి రద్దుకావడం సాధ్యంకాదు. దేవుని వాగ్దానములకు భిన్నముగా చేయు మానవ ప్రయత్నములను పూర్తిగా విరమించుకోవాలని కూడ మనము గుర్తుంచుకోవాలి. ఫలితముగా దైవ సంకేతమును శత్రువులు ఇతరుల వైపు సూచించకుండా జాగ్రత పడవచ్చు. కాని ఒకవేళ అల్లాహ్ తాలా స్వయముగా ఏదేని ముందు జాగ్రత చర్య తెలిపినచో లేదా ఏదేని ఔషధమును సూచించినచో వాటిని అనుసరించడంలో ఎలాంటి అభ్యంతరము ఉండదు. ఎందుకనగా అది కూడ సంకేతమును ప్రదర్శించు సృష్టికర్తనుండే. కనుక అకస్మాత్తుగా మన జమాఅత్ సభ్యులలో నుండి ఒకరిద్దరు ప్లేగ్ వ్యాధి వలన మృతి చెందినచో ఈ భవిష్యవాణి సత్యతకు కళంకము అంటునని ఎవరు కూడ భావించరాదు. ఎందుకనగా ఎవరైతే ఖడ్గంను చేతబట్టి, అన్యాయముగా వేల మందిని హతమార్చిరో వారిని ఖడ్గంతోనే హత మార్చుమని పూర్వకాలంలో మూసా, యోషే, చివరికి మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ ఆదేశించడమైనది. ప్రవక్తల సత్యతకు ఇదొక చిహ్నము. దీని తరువాతయే చివరికి వారికి ఒక గొప్ప విజయము చేకూరింది. వాస్తవానికి ఆ యుద్ధాలలో దోషులే కాకుండా సత్యవంతులు కూడ ఆయా ఖడ్గముల ద్వారా ప్రాణాలు కోల్పేయోవారు. కాని చాలా తక్కువగా. ఇలాంటి చిన్నపాటి నష్టము వలన సంకేతమునకు ఎలాంటి భంగం వాటిల్లదు. కావున మన జమాఅత్ సభ్యులలో ఎవరైన ఏదేని ఇతర కారణాల వలన ఒకరిద్దరు ప్లేగు వ్యాధికి గురై మరణించినచో, అట్టి ప్లేగ్ వ్యాధి, దైవ సంకేతమునకు భంగం కల్గించనట్లు అనబడదు. ఇది గొప్ప భవిష్యవాణి కాదా?. నేను పదే పదే తెల్పునదేమనగా అల్లాహ్ తాలా ఈ భవిష్యవాణిని ఎంత స్పష్టముగా బహిర్గత మొనర్చుననగా ఏ సత్యవంతునికి కూడ ఎలాంటి సంశయం కలుగదు. పైగా అల్లాహ్ తాలా అద్భుతముగా ఈ జమాఅత్‌ను కాపాడినాడని అర్థం చేసుకొనును.

(9వ పేజిలో చదువుము.)

### 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

# జుమా ప్రసంగము

కొన్ని రోజుల క్రితం వార్షిక సభ జర్మని, బెల్జియంలో పాల్గొను అనుగ్రహమును అల్లాహ్ తఆలా కల్పించెను. ప్రపంచములోని అహ్మదీయులందరు ఎం.టి.ఏ ద్వారా వీటిని చూసేఉంటారు. మీరు కూడ చూసే ఉంటారు. రెండు సభలు కూడ అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా విజవంతమైనవి. జర్మని జమాఅత్ చాలా పెద్దది. పైగా చాలా సంవత్సరముల నుండి ఆయా వార్షిక సభలలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మతుల్లాహ్ పాల్గొనేవారు. వారి తరువాత నేను కూడ ఆయా సభలలో పాల్గొంటున్నాను.

సేవలందించు ప్రతి సేవకుడు మరియు వార్షిక సభలో పాల్గొను ప్రతి ఒక్కరు ఒక నిశబ్ధ ప్రచారం చేయుచున్న వారగుదురు. అంతేగాకా ముస్లిమేతరులలో గల ఇస్లాం వ్యతిరేక భావాలను, వారిలో ఇస్లాం పట్ల గల ఆందోళనలను దూరం చేసిన వారగుదురు. ఇవియే పేరుగాంచిన ముస్లిం ఉలమాలు సామాన్య ముసల్మానుల హృదయాలలో ఇస్లాంను గూర్చి ఏర్పర్చిన తప్పుడు అభిమతాలను వారి హృదయాల నుండి దూరం చేయువారగుదురు. ప్రజలు మనగూర్చి నవూజుబిల్లాహ్ మనము ముసల్మానులము కాదని, మనం కలిమను విశ్వసించమని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతిమ ప్రవక్తయని, ఖాతమున్నబియ్యాన్ అని విశ్వసించమనే తప్పుడు ఆలోచనలను కల్గిఉన్నారు. ఇంతటితోనే ఆగకుండా ఏకముగా మన ఖుర్ఆన్‌యే వేరని మనపై నిందారోపణలు చేస్తుంటారు. కాని అనేకులు అహ్మదీయులను కలసినప్పుడు, వార్షిక సభల వాతవారణంను చూసినప్పుడు వారిలో గల ఈ తప్పుడు అభిప్రాయములు దూరమవుతుంటాయి.

బోసిన్యా నుండి ఒక అహ్మదియేతర మస్జిద్ ఇమామ్ వచ్చియుండిరి. సభలో పాల్గొనిరి. సభకు ముందు ఏర్పాటు చేసిన ఒక ప్రచార కార్యక్రమములో వారు పాల్గొని ఇట్లనిరి. నేనే స్వయముగా అహ్మదియ్యత్‌ను గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించెదను. తద్వారా నా స్వీయ విజ్ఞానం ద్వారా అహ్మదియ్యత్‌ను గూర్చిన వాస్తవాన్ని తెలుసుకోని సరైన నిర్ణయం తీసుకోగలను. వీరు విశాల హృదయమును కలిగిన ఇమాం గారు. ఈ కారణం చేతనే వారిని సభలో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది.

ఒక ముస్లిం ముహమ్మద్ యూసుఫ్ గారిట్లనిరి. నేను మొదటి సారిగా సభలో పాల్గొన్నాను. జమాఅత్‌నకు వ్యతిరేకంగా చాలా విషయములు నేను విని వుంటిని. సభ వాతావరణమును చూచిన తరువాత నా హృదయములో గల అన్ని రకాల అనుమానములు తొలగిపోయినవి.

జార్జియా నుండి 38 మందితో కూడిన ఒక బృందం జర్మని వార్షిక సభలో పాల్గొన్నది. వారిలో ఇద్దరు ఫాద్రీలు, ఇద్దరు ముఫ్తీలు, షియ్యా మరియు సున్ని నాయకులు మరో ముప్పైమంది ముస్లిమేతరలు కూడ ఉన్నారు. ఆ బృందంలోని ఒక అహ్మదీయేతర మస్జిద్ ఇమాం జంబాల్ గారిట్లు తెల్పిరి. నేను జార్జియా మస్జిద్‌కు ఇమాంను. నేను అహ్మదియ్య జమాఅత్ ఆహ్వానం మేరకు ఈ వార్షిక సభలో పాల్గొన్నాను. నేను ఇస్లాంను గూర్చి అనేక క్రొత్త విషయాలను నేర్చుకున్నాను. గతంలో ఇలాంటి విషయాలను నేను ఎక్కడ వినలేదు. నేను ప్రస్తావించిన వాఖ్యమును గూర్చి వారిట్లు తెల్పిరి. ఆ వ్యాఖ్యము సదా నాకు గుర్తుండును. అవి." మనవతా సేవ చేయడం మన బాధ్యత. ఇస్లాం ధర్మము కేవలం శాంతియుత ధర్మము." ఇక్కడికి వచ్చిన తరువాతయే మాకు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు తెలిసినాయి.

నేను జమాఅత్ అహ్మదియ్య ఖలీఫాను చూశాను. వారి ప్రసంగాలు విన్నాను. చాలా విషయాలు నేర్చుకున్నాను. చాలా ప్రభావితుడినైనాను. ఖలీఫా ప్రసంగాలు విన్న తరువాత ప్రపంచ ప్రజలు ఈ సందేశమును, వీరు సూచించిన విధముగా నడుచుకొందురని నా ప్రగాఢ విశ్వాసం. వీరు ప్రసంగాలు అల్లాహ్ జల్లా షాఅనహుతో ప్రారంభించడమైనది. నా నుండి కూడ మీ అందరికి శాంతి, సామరస్యలు చేకూరునుగాకా!.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 సెప్టెంబర్ 2018 ( 21 తబూఖ్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

కొన్ని రోజుల క్రితం వార్షిక సభ జర్మని, బెల్జియంలో పాల్గొను అనుగ్రహమును అల్లాహ్ తఆలా కల్పించెను. ప్రపంచములోని అహ్మదీయులందరు ఎం.టి.ఏ ద్వారా వీటిని చూసేఉంటారు. మీరు కూడ చూసే ఉంటారు. రెండు సభలు కూడ అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా విజవంతమైనవి. జర్మని జమాఅత్ చాలా పెద్దది. పైగా చాలా సంవత్సరముల నుండి ఆయా వార్షిక సభలలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మతుల్లాహ్ పాల్గొనేవారు. వారి తరువాత నేను కూడ ఆయా సభలలో పాల్గొంటున్నాను. ఫలితముగా జర్మని జమాఅత్‌లో సభల నిర్వహణ చాలా వరకు క్రమబద్ధమైనది. ఇతర దేశాల నుండి కూడ జర్మనికి చాలా మంది అతిథులు వస్తుంటారు. చుట్టు ప్రక్కల గల తూర్పు యూరప్ ప్రజలతో పాటు ఇతర దేశముల నుండి కూడ సభలో పాల్గొనుటకు ప్రజలు వచ్చుచున్నారు. ఈ సంవత్సరం కొన్ని ఆఫ్రికా దేశముల నుండి ప్రజలు సభలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరము వలే ఈ సంవత్సరము కూడ అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జల్సాలో పాల్గొనువారు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే అతిథులు అందరు మన సభల నుండి చాలా మంచి ప్రభావాన్ని తీసుక వెళ్ళుతుంటారు. పైగా ఈ విషయాన్ని వారు వెల్లడిస్తుంటారు కూడ. ఈ క్రమములోనే జర్మని మరియు బెల్జియం వార్షిక సభలలో పాల్గొన్న అతిథులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించడం జరిగింది. జమాఅత్ పట్ల వారికి ఏర్పడిన మంచి భావాలను వారు వెల్లడించారు. సభ ఏర్పాట్లను, సభ వాతావరణమును అతిథులు చాలా ప్రశంసించారు. ఇక్కడికి వచ్చినందుకు మాకు ఇస్లాం నిజమైన బోధన తెలిసినదని అన్నారు. నేడు ప్రపంచములో మీడియా ఇస్లాంను గూర్చి ఏ రూపంనైతే ప్రవేశపెట్టుచున్నదో అది చాలా భయంకరమైన రూపం. అట్టి రూపానికి మరియు ఇస్లాం వాస్తవరూపానికి, ముసల్మానుల ఆచరణలనకు చాలా తేడా గలదు. బోధన ఉత్తమమైనను, ఆ బోధనను విశ్వసించువారి ఆచరణలను ఉత్తమముగా లేనిచో ఆయా బోధనల పట్ల మంచి అభిప్రాయం ఏర్పడదు. కావున నేను ముందుగా తెల్పినట్లు ఈ విధముగా సేవలందించు ప్రతి సేవకుడు మరియు వార్షిక సభలో పాల్గొను ప్రతి ఒక్కరు ఒక నిశబ్ధ ప్రచారం చేయుచున్న వారగుదురు. అంతేగాకా ముస్లిమేతరులలో గల ఇస్లాం వ్యతిరేక భావాలను, వారిలో ఇస్లాం పట్ల గల ఆందోళనలను దూరం చేసిన వారగుదురు. ఇవియే పేరుగాంచిన ముస్లిం ఉలమాలు సామాన్య ముసల్మానుల హృదయాలలో ఇస్లాంను గూర్చి ఏర్పర్చిన తప్పుడు అభిమతాలను వారి హృదయాల నుండి దూరం చేయువారగుదురు. ప్రజలు మనగూర్చి నవూజుబిల్లాహ్ మనము ముసల్మానులము కాదని, మనం కలిమను విశ్వసించమని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతిమ ప్రవక్తయని, ఖాతమున్నబియ్యాన్ అని విశ్వసించమనే తప్పుడు ఆలోచనలను కల్గిఉన్నారు. ఇంతటితోనే ఆగకుండా ఏకముగా మన ఖుర్ఆన్‌యే వేరని మనపై నిందారోపణలు చేస్తుంటారు. కాని అనేకులు అహ్మదీయులను కలసినప్పుడు, వార్షిక సభల వాతవారణంను చూసినప్పుడు వారిలో గల ఈ

తప్పుడు అభిప్రాయములు దూరమవుతుంటాయి. ఆపై వారు ఈ విషయాన్ని కూడ వ్యక్తపర్చుతుంటారు. జర్మని వార్షిక సభలలో పాల్గొను ముసల్మానులు కూడ ఈ విషయాన్ని నిశితముగా వ్యక్తపర్చారు. అరబ్ దేశాల నుండి, భారతదేశం నుండి, పాకిస్తాన్ నుండి వచ్చినవారు కూడ ఈ విషయాన్ని వ్యక్తపర్చారు. అంతేగాకా వీరందరు సేవలందించు ఈ సేవకులను వారి ప్రవర్తన శైలిని కూడ కొనియాడడం జరిగింది. బెల్జియం వార్షిక సభలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ దృశ్యాలను వీక్షించడం జరిగింది. అంతేగాకా అక్కడి జల్సా కూడ ఎంతో శుభప్రదముగా, విజయవంతముగా ముగిసినది. అది చిన్న జమాఅత్‌యే అయినను ఆ వార్షిక సభలో బెల్జియం స్థానిక జమాఅత్ సభ్యులకన్న ఎక్కువ సంఖ్యలో అతిథులు పాల్గొన్నారు. ఈ విషయంను నేను ఇంతకు ముందే ప్రస్తావించాను. వారి ముగింపు సభకార్యక్రమములో పనులను ఎంతో చాకచక్యముగా పూర్తి చేయడం జరిగింది. నేను 14 సంవత్సరముల తరువాత వారి వార్షిక సభలో పాల్గొన్నాను. కావున వారు ఈ విషయంలో చాలా జాగ్రతలు తీసుకున్నారు. అనుభవం లేనందున చాలా ఆందోళనకు గురి అయ్యారు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహము వలన వారు చాలా ఉత్తమముగా నిర్వాహణ కార్యక్రమాలు చేపట్టినారు. అక్కడికి ముస్లిమేతరులు చాలా తక్కువ సంఖ్యలో వచ్చినను, వారు వార్షిక సభల నిర్వాహనలను, ఏర్పాట్లను, జమాఅత్ చేపట్టుచున్న కార్యక్రమాలను చూసి జమాఅత్‌ను ప్రశంసించడం జరిగింది. కావున జమాఅత్ ఎక్కడున్నా, ఎక్కడిదైనా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇతరులపై మంచి ప్రభావమునున చూపుతున్నది. ప్రచారమునకు కారణమగుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిసలాతు వస్సలాం బైఅత్‌లో చేరిన మన స్థితులను ఏ స్థాయిలో మెరుగు పరచుకోవలసిన అవసరమున్నదో దానిని ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన ప్రతి సమావేశం, ప్రతి వార్షిక సభ ఎక్కడ నిర్వహించబడుచున్నను అక్కడి ప్రజలను తప్పకుండా ప్రభావితం చేస్తుంటాయి. నేటి నుండి ఖుద్దాముల్ అహ్మదియ్యా యు.కే వార్షిక సమావేశాలు కూడ జరుగుచున్నాయి. ఈ సందర్భముగా నేను ఈ సమావేశాలలో పాల్గొనే ప్రతి ఖుద్దామునకు తెలుపునదేమనగా, చుట్టు ప్రక్కల వారు ప్రభావితులగునట్లు మీ ప్రవర్తనలు, నడవడికలు ఉండాలి. అల్లాహ్ తాలా వీరి సమావేశాలను కూడ విజయవంతము చేయుగాకా!. వాతవరణం సరిగా లేనందున వీరిలో గల ఆందోళనలు, ఆవేధనలు కూడ వీరి నుండి దూరమగును గాకా!. వాతవరణం వీరికి అనుకూలముగా ఉండును గాకా!.

ఈ రెండు సభలలో సేవలందించు సేవకులకు కూడ నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. జర్మనిలో కూడ, బెల్జియంలో కూడ వారు తమ తమ సామర్థ్యము, ప్రతిభ మేరకు సభలో పాల్గొన్న అతిథులకు సేవలందించారు. అదే విధముగా ఆయా సభలలో పాల్గొన్న అహ్మదీయులు కూడ వారికి కృతజ్ఞతలు తెలుపవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందించుటకు తమను తాము సమర్పించు కొనువారిలో విభిన్న తరగతులు, మనస్థత్వము కలిగినవారుంటారు. బెల్జియంలో సేవలందించు వారి సంఖ్య తక్కువగా ఉన్నది. అయినా కూడ వారు నా సూచన మెరకు ఎంతో నేర్పుతో, చాకచక్యముగా ఆయా బాధ్యతలను నిర్వర్తించడం జరిగింది. అదే విధముగా అల్లాహ్ తఆలా వారికి సేవలందించు భాగ్యమును అనుగ్రహించినందుకు సేవకులు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. ఆపై భవిష్యత్తు కొరకు తమను తాము సిద్ధము చేసుకోవలెను. కనిపించిన లోపములు, బలహీనతల గురించి రాబోవు సంవత్సరములలో ఎలా దూరము చేసుకోవాలో ఆలోచించుకోవలెను. నిర్వహకులు, అధికారులు ప్రత్యేకంగా తమ ప్రణాళికల గురించి ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఏర్పాటు చేసుకున్న ఎర్రటి (ఫిర్యాదుల) పుస్తకములో తమ లోపములన్నిటిని నమోదు చేసుకోవలెను.

జర్మనిలో సేవలందించు సేవకులను గూర్చి సాధారణముగా కొన్ని ఫిర్యాదులు వస్తుంటాయి. వారి ముఖాలలో చిరునవ్వు కనిపించదు, వారు సరిగా వ్యవహరించరు. డ్యూటీలు చేయుచున్నప్పుడు కఠినముగా వ్యవహరిస్తుంటారు. ఈ సంవత్సరము ఈ విషయాలలో వారిని గూర్చి మంచి అభిప్రాయాలే వ్యక్తపర్చడం జరిగింది. రాబోవు సంవత్సరాలలో ఇంతకు మించి చాలా చక్కగా బాధ్యతలు నిర్వహించుటకు ప్రయత్నించవలెను. ఈ సందర్భమున ఒక లోపమును మీకు తెలిపెదను. పురుషుల సభా సమావేశంలో ఇంటిని గూర్చి ఒక పద్యంను చదివివినిపించడం జరిగింది. దానిని చదివి వినిపించే విధానం సరైనది కాదు. మన వేదికలు డ్రామాలాడుకునే వేదికలు కావు. ఇలాంటి రాగాలతో పద్యాలు చదువకూడదు. మన సాంప్రదాయాలను, సంస్కృతులను ఎల్లప్పుడు మనము మన ముందురంచుకోవాలి. మన సాంప్రదాయానికి, సంస్కృతికి భిన్నమైన రాగాలను ఎంచుకోకూడదు. మరో విషయం ఏమిటనగా ఉపన్యాసముల మధ్యలో చదువి వినిపించే పధ్యాలు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల పధ్యాలై ఉండునట్లు సభలను నిర్వహించే అధికారులు చూసుకోవాలి. ఇతర పధ్యాలు చదవకూడదు. ఇలాంటి విషయాల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. నేను సభా నిర్వాహన అధికారికి అక్కడే ఈ విషయంను గూర్చి అవగాహన కల్పించాను.

ఇప్పుడు నేను కొందరు అతిథుల అభిప్రాయములను మీకు తెలిపెదను. ఫలితముగా సభ ప్రభావము కేవలం అహ్మదీయులపైనే గాక ఇతరులపై కూడ పడుననే విషయం కూడ అర్థమవుతుంది.

బోసిన్యా నుండి ఒక అహ్మదియేతర మస్జిద్ ఇమామ్ వచ్చియుండిరి. సభలో పాల్గొనిరి. సభకు ముందు ఏర్పాటు చేసిన ఒక ప్రచార కార్యక్రమములో వారు పాల్గొని ఇట్లనిరి. నేనే స్వయముగా అహ్మదియ్యత్‌ను గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించెదను. తద్వారా నా స్వీయ విజ్ఞానం ద్వారా అహ్మదియ్యత్‌ను గూర్చిన వాస్తవాన్ని తెలుసుకోని సరైన నిర్ణయం తీసుకోగలను. వీరు విశాల హృదయమును కలిగిన ఇమాం గారు. ఈ కారణం చేతనే వారిని సభలో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది. వారు సభలో పాల్గొన్న తరువాత తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి. అహ్మదీయుల మధ్య కొంత సమయము గడిపిన తరువాత ఇస్లాం నిజమైన బోధనను సరియైన రీతిలో ప్రచారము చేయుచున్నవారు కేవలం మీరేనని నేను గ్రహించాను. సభ కార్యక్రమాలను ఎంతో శ్రద్ధతో, పరిశీలన దృష్టితో పర్యవేక్షించిరి. సభ తరువాత వారిని మరియు ఇతర సభ్యులను కలిపి జామిఆ అహ్మదియ్య జర్మనిని సందర్శించుటకు పంపినాము. వారు జామిఆను చూసిన తరువాత ఇట్లనిరి. ఎంతో విచారకరము! ముసల్మానులు ధార్మిక మరియు ప్రాపంచి విద్యలో చాలా వెనుకబడి ఉన్నారు. కాని నేను సభా కార్యక్రమాలలో ఒక అరుదైన దృశ్యంను చూశాను. అదేమనగా ప్రాపంచిక విద్యలో ఉన్నత స్థానమును పొందిన విద్యార్థులకు అహ్మదియ్యా జమాఅత్ ఇమాం ప్రశంప ప్రతాలను అందజేశారు. ఈ విధముగా వారు జమాఅత్ సభ్యులను ప్రాపంచిక విద్యాలో కూడ ముందుకు సాగాలని ప్రోత్సహించారు. రెండవ విషయమేమనగా జామిఆను సందర్శించిన తరువాత, అహ్మదియ్యా జమాఅత్ ఖిలాఫత్ ఆధ్వర్యములో ధార్మిక విద్యా ప్రచారము కొరకు ఎంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయుచున్నది. ఏ స్థాయిలో ఎంత గొప్పగా ఈ మైదానంలో ముందుకు వెళ్ళుచున్నది, ముస్లిములు కోల్పోయిన వైభవమును తిరిగి తీసుకొచ్చుటకు ప్రయత్నించుచున్నది అనే విషయాలను నేను తెలుసుకున్నాను. ఆ తరువాత వారు నాతో భేటి అయినారు. బరహీనే అహ్మదియ్యా మరియు తజ్‌కిరా ను చదువాలని ఉందని వారు నాకు తెలిపిరి. అందుకు నేను తజ్‌కిరాకు బదులుగా ఇస్లాం తత్వజ్ఞానంను, ఇస్లాం వైపు ఆహ్వానంను అధ్యాయణం చేయమని, ఫలితముగా మీకు జమాఅత్‌ను గూర్చి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనలను గూర్చి, వారి వాస్తవ స్థితిగతులను గూర్చి, వారి విజ్ఞాన పరిజ్ఞానంను గూర్చి, వారికి అల్లాహ్ తాలా ఏ విధముగా సహాయ సహకారములందించాడు అనే విషయాలు పూర్తి స్థాయిలో తెలుస్తాయని సూచించాను.

మరల బోసిన్యా బృందములో వచ్చిన మరొక మహిళ అతిథురాలు మఅమ్మర గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. నేను మొదటి సారి జల్సాలో పాల్గొన్నాను. వర్తమాన ఖలీఫాగారిని మర్యాద పూర్వకముగా కలిసాను. సభ సమావేశాలు, సమయం ఎంతో వేగంగా ముగిసిపోయాయి. ఇలాంటి రోజులు మరికొన్ని ఉన్నచో ఎంత బాగుండును. ప్రతి సంవత్సరం సభలలో పాల్గొనాలని నేను కోరుకుంటున్నాను.

మోంటీ నీగ్రూకు చెందిన చూపు తక్కువ గల ఒక అతిథుడు ఇట్లనిరి. నాకు చూపు సరిగ్గా లేదు. కాని ఈ సభలో పాల్గొని నేను ఈ కార్యక్రమాలన్నింటిని హృదయ కనులతో చూచినాను. ఈ సభ ద్వారా ఆత్మను సంతృప్తి పర్చుకొని తిరిగిపోవుచున్నాను. నేను నివాసం ఉంటున్న ప్రాంతములో, దేశంలో ప్రజలు

ధర్మము, మతము నుండి చాలా దూరముగా ఉన్నారు. ఆధ్యాత్మికత ఏమిటో మాకు తెలియదు. దాని గూర్చి జాడాయే మాకు తెలియదు. కాని దేవుడున్నాడని నేను సభ సమయమున తెలుసుకున్నాను. అతని శుభములు ఇక్కడ శాంతి, సంరక్షణ, ఆత్మ సంతృప్తి రూపంలో అవతరించుచున్నట్లు నేను భావించితిని. అందులో నేను కూడ కొంత భాగము పొందాను.

ఈ సంవత్సరం జర్మని సభకు బల్గారియా నుండి 56 మందితో కూడిన బృందము వచ్చినది. అందులో 31 మంది జమాఅతేతర అతిథులున్నారు. వారితో నా భేటి జరిగినది. బృందములో వున్న ఒక మహిళ కిరిలిక గారు తమ అభిప్రాయములను ఇట్లు తెలిపిరి. నేను చాలా కార్యక్రమాలలో పాల్గొన్నాను. కాని అహ్మదియ్య జమాఅత్ సభలో ఆధ్యాత్మిక వాతావరణము కనిపించినది. చాలా శాంతియుత వాతావరణము గలదు. ప్రజల హృదయములో మా కొరకు ప్రేమాభిమానముండెను. వారి కన్నుల ద్వారా వారి విశ్వాసము మరియు వారెంత పుణ్యులో అంచనా అగుచుండెను. వర్తమాన ఖలీఫా ఉపన్యాసములు నా హృదయమును చాలా ప్రభావితం చేసెను. ప్రసంగము జరుగుచున్నప్పుడు నేను రోధించుచుంటిని. ఇప్పుడు నా క్రొత్త జీవితం మొదలైనట్లు నాకు అనిపించసాగెను. శేష జీవితమును ఈ విషయముల వెలుగులో గడుపుటకు నేను ప్రయత్నింతును. ఈ ఆధ్యాత్మిక వాతావరణముతో లబ్ది పొందుటకు నాకు అవకాశమిచ్చినందుకు నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. వీరికి అహ్మదియ్యత్‌ను గూర్చి పూర్తి అవగాహన లేకున్నను ఇక్కడి వచ్చి ఈ పరిసరాలతో ప్రభావితులైతారు. ఇలాంటి వారి కొరకు కూడ ఈ సభలు శుభప్రదముగా నిలుస్తాయి.

ఒక క్రైస్తవ మతస్థురాలైన క్రేసి మీరా అను మహిళ ఇట్లనిరి. నేను నా భర్త, పిల్లలతో కలిసి సభలో పాల్గొన్నాను. ఇంతటి చక్కటి ఆతిథ్యము నేనెన్నడు చూడలేదు. తల్లిదండ్రుల, గౌరవము, పిల్లల శిక్షణ గురించి చాలా విషయములు నేర్చుకున్నాను. వాటిని నేను జీవితములో భాగముగా చేసుకుంటాను. పురుషులు మహిళలను గౌరవించుచున్న తీరును చూచి చాలా ఆశ్చర్యము కలిగినది. క్రైస్తవులలో స్త్రీల పట్ల ఇంత గౌరవము, మర్యాద నేను చూడలేదు. కృతజ్ఞలతో మీ కొరకు ప్రార్థన చేస్తాను. ఇందులో పురుషుల కొరకు కూడ ఒక గుణపాఠమున్నది. సభ రోజులలోనే కాక సదా వారి హృదయములో అల్లాహ్ తఆలా మనకు అందించిన బోధన ప్రకారము స్త్రీల పట్ల గౌరవముండవలెను.

ఒక ముస్లిం ముహమ్మద్ యూసుఫ్ గారిట్లనిరి. నేను మొదటి సారిగా సభలో పాల్గొన్నాను. జమాఅత్‌నకు వ్యతిరేకంగా చాలా విషయములు నేను విని వుంటిని. సభ వాతావరణమును చూచిన తరువాత నా హృదయములో గల అన్ని రకాల అనుమానములు తొలగిపోయినవి. నలువైపుల మేలు, ఖుర్‌ఆన్, హదీస్ బోధన యుండెను. అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు (నినాదము) నన్ను చాలా ప్రభావితం చేసెను. ప్రతి చోట శాంతి యుండెను. ప్రత్యేకంగా వర్తమాన ఖలీఫా ఉపన్యాసము జరుగుచున్నప్పుడు చాలా సంతృప్తి కలిగెను. ఇక నేను అహ్మదియ్యత్‌లో చేరుతానని సభ సమయమున నిర్ణయించుకొంటిని. కావున నేనిప్పుడు జమాఅత్‌లో చేరుతున్నాని ప్రకటిస్తున్నాను. నాకు ఎన్నో సమస్యలు ఉండేవి. కాని ఈ వార్షిక సభలో పాల్గొన్న తరువాత నా సమస్యలన్ని వాటికి అవియే దూరం కాసాగాయి. ఇక ముందు నేను జమాఅత్ సందేశమును ప్రజలకందిస్తాను.

లిటోవియా నుండి ఒక వైద్య విద్యార్థి వచ్చెను. వారిట్లనిరి. వార్షిక సభ జర్మనిలో పాల్గొనుట నా కొరకు చాలా పెద్ద సత్కార విషయము. ఇది గట్టి విశ్వాసము, సంతృప్తి చెందిన ఆత్మల యజమానులు, సోదరభావము గల శాంతియుత ప్రజల కోసం ఏర్పాటుచేసిన సభ అని నేను ఈ సభను భావించితిని. ప్రతి ఒక్కరు పూర్తి శ్రద్ధతో ప్రసంగములను వింటున్న, తమ పనిలో నిమగ్నమై యున్న విషయము నాకు చాలా ఆశ్చర్యము కలిగించెను. వర్తమాన ఖలీఫా గారిని మర్యాద పూర్వకముగా కలుసుకోవడం కూడ నా అదృష్టంగా భావిస్తున్నాను. వారు జర్మనిలో ఉన్నటువంటి ప్రవాసులను గూర్చి, ఇస్లాంను గూర్చి ప్రజలలో ఉన్నటువంటి భయాందోళనలను గూర్చి ప్రసంగించిరి. దీని ద్వారా అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో శాంతి సామరస్యములను, సోదరభావంను నెలకొల్పుచున్నదనే విషయం అర్థమవుచున్నది. అంతేగాకా జర్మని సమాజంలో మిత్రభావం ఏర్పాటు చేయుటకు, పోరుగు వారి హక్కులను చెల్లించుటకు, సేవలందించుటకు ప్రయత్నిస్తున్నదనే విషయం అర్థమవుచున్నది.

లిటోవియా నుండి వచ్చిన ఒక అహ్మదియేతర పాకిస్తాని మరియు మాస్టర్ విద్యను అభ్యసిస్తున్న వ్యక్తి సభలో పాల్గొనెను. వారిట్లనిరి. గత సంవత్సరమే నేను విద్యా అనుమతి ప్రతం ద్వారా పాకిస్తాన్ నుండి లిటోవియాకు వచ్చాను. నన్ను కూడ వార్షిక సభలో పాల్గొనాలని ఆహ్వానించిరి. కొంత సందిగ్ధం తరువాత నేను ఆ ఆహ్వానమును అంగీకరించాను. నేను వార్షిక సభ ప్రాంగణములోకి చేరుకున్న తరువాత అక్కడి పరిస్థితులను చూసి చాలా ఆశ్చర్యపోయాను. ఎందుకనగా అక్కడ చాలా మంది ఏకమైఉన్నారు. నిర్వాహకులు కూడ వారిని చాలా చాకచక్యముతో, అర్థవంతముగా సభా ప్రాంగణములో కూర్చోబెట్టారు. సభా ప్రాంగణములో కూడ చాలా మంది కూర్చొని ఉన్నారు. అందులో అనేకులు ఇతర దేశాల నుండి వచ్చిన ముస్లిమేతర అతిథులే. వారందరికి కేవలం ఇస్లాం వాస్తవ బోధనలను గూర్చి అవగాహన కల్పించడం కోసమే ఆహ్వానించడం జరిగిందని అర్థం చేసుకున్నాను. ఇక్కడ చూచినంత ప్రేమానురాగము, గౌరవము, మర్యాద, ఆతిథ్యమును నేను నా జీవితంలో ఎన్నడు చూడలేదు. దీని ద్వారా ముస్లిమేతరు లందరిపై చాలా మంచి ప్రభావము పడునని నాకు చాలా సంతోషం కలిగెను. వారు ఇస్లాంను వైపు ఆసక్తి కనబర్చెదరనే నమ్మకం కూడ నాలో కలిగినది. నేను అహ్మదీయుడిని కాను. అందుకే నా మదిలో కూడ చాలా అనుమానములు గలవు. ఇలాంటి అనుమానములు ప్రతి వర్గము వారికి ఇతర వర్గముల పట్ల ఏర్పడుతూనే ఉంటాయి. అక్కడ నేను ఉపన్యాసమును విన్నాను, అక్కడ వ్రాసి పెట్టిన వాఖ్యములను చదివాను. వారితో పాటు నమాజ్ కూడ సలిపాను. నాకు ఎలాంటి వ్యతాసములు కనిపించలేదు. మేము కూడ ఇలాగే ఆచరిస్తుంటాము. అహ్మదీయులు కూడ ఇలాగే ఆచరిస్తున్నారు. వీరి కలిమా, నమాజ్, ఖుర్‌ఆన్ అన్ని ఒకే విధముగా ఉన్నవి. అన్నిటికన్న ముఖ్యయమైన అంశం ఖతమేనబువ్వత్‌ను గూర్చి. ఈ ఆంశంను గూర్చి నేను ఇప్పుడు ఆలోచనలో పడ్డాను. ఈ విషయంలో నేను నా వర్గమును నిజమైనదని అనాలా లేక అహ్మదియ్య జమాఅత్‌ను నిజమైనదని అనాలా అని ఆలోచించక తప్పదం లేదు. ఈ సభలో పాల్గొనడం వలన నాకు కలిగిన ప్రయోజనమేమనగా నేను అహ్మదీయులతో కలసి ఈ నాలుగు రోజులు ఉన్నాను. వారి నడవడికను నా కన్నుల ద్వారా స్వయముగా వీక్షించాను. చెవుల ద్వారా విన్నాను. కావున స్వచ్ఛమైన ఇస్లాంబోధనలు ఏమిటి అని నేను ఇకపై అన్వేషణ ప్రారంభించెదను. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలు నాకు చాలా నచ్చాయి. ప్రత్యేకించి సభ ముగింపు కార్యక్రమములో చేసిన ప్రసంగం చాలా విజ్ఞానంను ఇచ్చినది. ఈ నాలుగు రోజులు నా జీవితంలో చాలా అద్భుతమైన రోజులు. మరల ఇట్లనిరి. ఇతర ముస్లిములు కేవలం మాటలకే పరిమితం. వారు ప్రజలలో ద్వేషాలను పెంచుతున్నారు. కాని నేను మాత్రం ఇక్కడ ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాధలను వీక్షించాను. నా వెంట కొందరు ముస్లిమేతర మిత్రులు కూడ వున్నారు. ముస్లిముల ఈ ప్రవర్తనలు అనగా అహ్మదియ్య జమాఅత్ వారికిచ్చిన గౌరవ మర్యాదలను చూచి వారు చాలా ప్రభావితమైనారు. ప్రతి ఒక్కరు ప్రేమ, అనురగాము, గౌరవము, మర్యాదతో మాట్లాడినారు, సూచనలిచ్చారు. ఇంత పెద్ద సభను ఇంత అందంగా నిర్వహించారు. నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

వ్యవసాయ విశ్వవిద్యాలయము లిటోవియాకు చెందిన ఒక శ్రీలంకన్ లెక్చరార్ సభలో పాల్గొన్నారు. వారిట్లనిరి. నిజం చెప్పాలంటే నేను ఈ సభలో పాల్గొనాలని నిర్ణయించుకున్నప్పుడు నాలో కొన్ని ఆందోళనలు చెలరేగాయి. అవి ఏమనగా సమావేశం జరుగుచున్నప్పుడు పొరపాటున ఉగ్రదాడులు కూడ జరుగవచ్చును. కాని నేను వార్షిక సభ ప్రాంగణములో సెక్యూరిటిని చూసినపుడు ఈ సభకు గాని ఇందులో పాల్గొను వారికి గాని ఎలాంటి నష్టము వాటిల్లదని గ్రహించాను. మొత్తానికి ఇది అల్లాహ్ తాలా అనుగ్రమము. అల్లాహ్ తాలాయే స్వయముగా రక్షణ సామాగ్రిని ఏర్పాటు చేస్తాడు. వాస్తవానికి మన సెక్యూరిటి ఏం చేయగలదు?.

మరల ఇట్లనిరి. నేను ఈ సెక్యూరిటి సిబ్బందికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నాకు చాలా మంది శ్రీలంకకు చెందిన ముస్లిం మిత్రులు గలరు. కాని నేను ఒక బౌద్ధ కుటుంబములో జన్మించినందున నాకు ఇస్లాం ధర్మమును గూర్చి ఎలాంటి సరైన అవగాహన లేదు. వీరు బౌద్ధిస్టులు. ఈ వార్షిక సభ నాకు సరైన ఇస్లాంను గూర్చిన బోధనలను

గూర్చి పరిచయం చేసింది. ఇతర ఇస్లామీయ కార్యక్రమాలను గూర్చి కూడ నాకు తెలియునట్లు చేసినది. అంతేగాకా అహ్మదియ్య జమాఅత్ మరియు ఇతర ముస్లిం వర్గాల మధ్య ఉన్న వ్యత్యాసం కూడ మాకు తెలిసిది. అహ్మదియ్య జమాఅత్ చాలా ప్రేమించే జమాఅత్ అని నేను ఈ వేడుక ద్వారా తెలుసుకున్నాను. నేనీ జమాఅత్‌ను చాలా ప్రశంసించదలచితిని. మీ జమాఅత్ నిర్వహణ ప్రతిభను చూచి ఆశ్చర్యమునకు గురి కాక తప్పలేదు. మీరు ప్రపంచమును సరియైన దిశలో నడిపించగలరని ఈ విషయము స్పష్టము చేయుచున్నది.

లిటోవియా నుండి మరొక విద్యార్థిని గ్లోరియా గారు మొదటి సారిగా వార్షిక సభలో పాల్గొన్నారు. వారు మొదటి సారిగి ఒక ఇస్లామీయ కార్యక్రమములో పాల్గొన్నారు. వారిట్లనిరి. నాకు ఆహారము మొదలగు అన్ని ఏర్పాట్లు మంచిగానే అనిపించినవి. ప్రజలు చాలా మంచి ప్రవర్తనలు కలిగివుండిరి. విధులు నిర్వహించుచున్న మహిళలు ఎల్లప్పుడు చిరునవ్వుతో కలిసేవారు. ప్రజలకు మహిళల పట్ల చాలా ఫిర్యాదులు గలవు. కాని వారిట్లనిరి. మహిళలు ఎల్లప్పుడు చిరునవ్వుతో కలిసేవారు. ఈ విషయం నాకు చాలా నచ్చినది. చిన్నలు పెద్దలు అందరు పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుటకు కృషిచేస్తున్నారు. ఈ విషయం కూడ నన్ను ముగ్ధురాలని చేసింది. నేను చాలా విశ్రాంతి పోందు వారిగా భావించుకొంటిని. నేను తెరపై చూసినప్పుడు పురుషులందరు వారి చేతులను ఒకరి భుజాలపై మరోకరు పెట్టుకొని కూర్చొని ఉన్నారు. ఆ దృశ్యం ఇంకా నా కన్నుల ముందు కదలాడుతుంది. బైఅత్ సందర్భమును గూర్చి వీరు తెలుపడం జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నందుకు ఇస్లాం గురించి నా అభిప్రాయములన్నియు మారిపోయినవి. ఈ ప్రపంచము గురించి మంచిని ఆశించేవారు ఇప్పటికి కొందరున్నారని తెలుసుకొని నాకు ఆనందము కలిగినది.

లిటోవియా నుండి పాల్గొన్న మరొక మహిళ అతిథురాలు అనస్తీనియా గారిట్లు తెల్పిరి. నేను అక్కడ ముస్లిమేతరులను ఉద్దేశించి ఒక ఉపన్యాసం చేశాను. దానిని గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. ఆ ప్రసంగం నాకు చాలా నచ్చినది. వారు ప్రస్తావించిన విషయాలన్ని వాస్తవమే. ఈ ప్రసంగం వినడానికి మహిళలు మరియు పురుషులు ప్రక్క ప్రక్కనే కూర్చొని ఉంటారు. సుమారు వెయ్యి మంది వరకు ఇందులో పాల్గొని ఉంటారు. వివిధ జాతులకు చెందిన అతిథులు ఆ కార్యక్రమములో పాల్గొంటారు. ప్రత్యేకించి జర్మనీయులు 400 నుండి 500 వలరకు పాల్గొన్నారు. వారిట్లనిరి. ఆ ప్రసంగంను వినుటకు నేను పురుషుల సభా ప్రాంగణంలోకి వచ్చాను. ఇతర సమయాలలో నేను మహిళల సభా ప్రాంగణంలోనే కూర్చొని ఉన్నాను. పురుషుల మధ్యలో కూర్చొవడం వలన నాకు సిగ్గు వేసింది. నా తలపై దుప్పటి లేనందున నాకు చాలా ఇబ్బంది కలిగినట్లు నేను భావించుకున్నాను. ఇక్కడికి వచ్చిన తరువాత ముసుగులో ఉండాలంటే మాకు సిగ్గుగా ఉంది కావున మేము మునుగును తొలిగించవచ్చునా? లేక దుప్పటి తొలిగించవచ్చునా? అని ప్రశ్నించే యువతులకు ఒక క్రైస్తవురాలు నేను పురుషులలో ఎందుకు కూర్చున్నాను?, నా తలపై ఎందుకు దుప్పటి లేదు? అని ఒకవైపు సిగ్గు పడుచుండు విషయం కనువిప్పును కల్గించునది కావలెను.

కొసోవో నుండి వచ్చిన ఒక న్యాయవాది తన అభిప్రాయములను తెల్పుచూ ఇట్లనిరి. వార్షిక సభ ఏర్పాట్లను చూచిన తరువాత ప్రతి ఒక్కరు ఖిలాఫత్ విధేయతలో నిమగ్నమై పనిచేయుచున్నట్లు నాకు అనిపించినది. వర్తమాన ఖలీఫా రూపంలో జమాఅత్‌నకు లభించిన ఆధరణీయుని ప్రేమలో ఈ విధేయత మొత్తం కనిపించుచున్నది. వర్తమాన ఖలీఫాతో భేటి అయ్యే అవకాశము లభించినది. జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి ఖిలాఫత్ దారములో ఒదిగిపోయెను. కొసోవోలో కూడ ఇటువంటి ఇజ్తిమాలు నిర్వహిస్తారు. కాని ఈ సభలో పాల్గొన్న తరువాత వ్యక్తిపై ఒక భిన్నమైన స్థితి ఏర్పడును. అన్ని రంగులకు, జాతులకు చెందిన ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి అవసరాల మేరకు వారికి సేవలందించడం జరిగినది. ఈ న్యాయవాది అహ్మదీయుడు కాదు.

కొసోవో బృందములో ఒక పిజిక్స్ ప్రొఫెసర్ ఆర్బర్ గారిట్లనిరి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడ గుమికూడడం, వారి అవసరాలను తీర్చడం వంటి అంశాలు నేను నమ్మశక్యం కానివి. ప్రతి ఒక్కటి ఒక క్రమంలో ఎలా నడుస్తున్నదో, అవసరాలను ఎలా పూర్తి చేయుచున్నారో సభలో పాల్గొని చూచితిని. ప్రతి పనికి ఒక సేవకుడు నియమించబడెను. వంటశాలను సందర్శించే అవకాశము లభించెను. అక్కడ ఒక వ్యక్తితో భేటి అయినాను. అతడు గత 22 సం॥ల నుండి ఉల్లిగడ్డలు కోస్తున్నాడు. గత 22 సం॥ల నుండి అతడు ఒకే కత్తిని ఉపయోగిస్తున్నాడు. అందుకు గల కారణమును తెల్పుచూ ఇట్లనెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహ్ ఆ కత్తిని ముట్టుకొని, ఉపయోగించిరి. కావున ఈ అభిమానం వారిపై మంచి ప్రభావమును చూపెను.

జార్జియా నుండి 38 మందితో కూడిన ఒక బృందం జర్మని వార్షిక సభలో పాల్గొన్నది. వారిలో ఇద్దరు ఫాద్రీలు, ఇద్దరు ముఫ్తీలు, షియ్యా మరియు సున్ని నాయకులు మరో ముప్పైమంది ముస్లిమేతరలు కూడ ఉన్నారు. ఆ బృందంలోని ఒక అహ్మదీయేతర మస్జిద్ ఇమాం జంబూల్ గారిట్లు తెల్పిరి. నేను జార్జియా మస్జిద్‌కు ఇమాంను. నేను అహ్మదియ్య జమాఅత్ ఆహ్వానం మేరకు ఈ వార్షిక సభలో పాల్గొన్నాను. నేను ఇస్లాంను గూర్చి అనేక క్రొత్త విషయాలను నేర్చుకున్నాను. గతంలో ఇలాంటి విషయాలను నేను ఎక్కడ వినలేదు. నేను ప్రస్తావించిన వాఖ్యమును గూర్చి వారిట్లు తెల్పిరి. ఆ వ్యాఖ్యము సదా నాకు గుర్తుండును. అవి." మనవతా సేవ చేయడం మన బాధ్యత. ఇస్లాం ధర్మము కేవలం శాంతియుత ధర్మము." ఇక్కడికి వచ్చిన తరువాతయే మాకు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు తెలిసినాయి.

ఆ బృందములోని ఒక మహిళ అతిథురాలు లాఖో గారిట్లు తెల్పిరి. వార్షిక సభ ఏర్పాట్లుచేసిన ప్రతి సేవకునికి నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మరొక మహిళ అతిథురాలు ఆర్మా గారిట్లు తెల్పిరి. ఈ రోజు నేను మహిళల సభలో పాల్గొన్నాను. మహిళలు కార్యక్రమమును నిర్వహిస్తున్న విధానంను చూసి నేను ఆశ్చర్యమునకు గురి అయ్యాను. అంతేగాకా మహిళలే సెక్యూరిటి బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఇవన్నియు నాకు చాలా బాగా నచ్చాయి. నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మరల ఇట్లనిరి. నేను ఈ రోజు కూడ మహిళల కార్యక్రమములను చూశాను. మహిళ విద్య, క్రమ శిక్షణ పట్ల ఎంత శ్రద్ధ చూపడం జరుగుతుందో తెలుసుకొని చాలా ఆశ్చర్యపోయాను. అన్నిటికన్న ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఖలీఫాగారు స్వయముగా ప్రశంస ప్రతాలను మహిళలకు అందజేస్తున్నారు.

మరల జార్జియా నుండి వచ్చిన మరొక అతిథుడు ఇట్లనిరి. వీరు ఒక ముసల్మాను వ్యక్తి. పైగా ఒక ముస్లిం సంస్థకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ వార్షిక సభలో పాల్గొనడం నిజంగా మా అదృష్టం. నేను ఇక్కడ ఆధ్యాత్మికతను, సోదరభావంను వీక్షించాను. మేము ఈ సభల నుండి ప్రయోజనం పొందడం ఇదొక సువర్ణ అవకాశంగా భావిస్తున్నాము.

మరొక మిత్రులు ముహమ్మద్ అక్బర్ గారిట్లనిరి. ప్రపంచమును మార్చి వేసే మహ్దీ అవతరిస్తాడని మేము చిన్నప్పటి నుండి వింటున్నాము. మేము అతని రాకకు నిరీక్షించుచున్నాము. మేము నిరీక్షించుచున్న మహ్దీ వచ్చి వెళ్లిపోయాడని, అతని ఖలీఫాల (ఉత్తరాధికారుల) పరంపర కొనసాగుతున్నదని మేమిప్పుడు మొదటి సారి వింటున్నాము. కనుక నేనిప్పుడు జమాఅత్ సాహిత్యమును పఠించెదను. నాకు సంతృప్తి కలుగునని నేను ఆశించుచున్నాను.

అదే విధముగా బిషప్ గారు కూడ వార్షిక సభలో పాల్గొనిరి. వారు కూడ తమ అభిప్రాయాలను వెల్లడించిరి. ఈ వార్షిక సభ కార్యక్రమాలను చూసి చాలా ప్రభావితులైనారు. నీలం రంగు ధరించిన వారే బిషప్ గారు.

హంగ్రీకి చెందిన ఒక ప్రొటెస్టెంట్ చర్చి పాద్రి కూడ వార్షిక సభలో పాల్గొనిరి. వీరు సైనిక కార్యకలాపాలే కాకుండా ధార్మిక కార్యక్రమాలలో కూడ చాలా ఆశక్తిని కనబర్చుతారు. వారిట్లనిరి. నేను క్రైస్తవుడనైనను మీ సభలో పాల్గొన్నందుకు నా విశ్వాసమునకు తాజాదనము లభించినది, అంతేగాకుండా నేను ఉత్సాహంతో తిరిగి వెళ్లిపోవుచున్నాను. ఈ ఉత్సాహం నేను సంవత్సరమంతయు నా పనులు కొనసాగించుటకు పనికి వచ్చును. గతంలో కూడ ఒకసారి వచ్చారు. ఇట్లనిరి. ఉత్సాహంతో వెళ్ళుచున్నాను. సంవత్సరమంతయు ఈ ఉత్సాహంతోనే ముందుకు కొనసాగుతుంటాను. మురబ్బి గారిట్లు తెల్పిరి. వారి వలన కేవలం వారి వీదిలోనే గాకుండా వారి ప్రాంతములోని అందరితో పరిచయం ఏర్పడింది. జమాఅత్ సందేశంను చేరవేయుటకు కూడ వారి వలన నూతన మార్గములు తెరుచుకోసాగాయి.

హంగ్రీలోని రిఫ్యూజి క్యాంపులో విధులు నిర్వహించే వార్గా గారిట్లనిరి.

సభ ఎటువంటి సందర్భమనగా మానవుడు ఒక గొప్ప వ్యక్తిని దర్శించినప్పుడు ఆశ్చర్యముతో పాటు లోపల ఒక రకమైన వణుకు పుట్టును. పూర్తిగా ఇదే విధంగా మీరు నినాదాలు చేయుచున్నప్పుడు ఇమామ్ ఆదేశించును, మీరు ఏదో ఒక అద్భుతం చేస్తారని, వేము నిరీక్షించుచున్నామని నేను భావించేవాడిని. మొదట్లో చాలా భయమేసింది. హంగ్రీలో ఇంతటి పెద్ద సమూహామునకు అవకాశవే లేదు. వంద మంది గుమికూడినా వివాదమేర్పడును. కాని వేలాది మందితో కూడిన ఇంతటి శాంతియుత సమూహమును నేనెన్నడు చూడలేదు.

హంగ్రీలోని రిఫ్యూజి క్యాంపులో ఆర్థిక లావాదేవీలు నిర్వహించు ఏలివోనా గారిట్లు తెల్పిరి. వారు వార్షిక సభ కార్యక్రమాలను వాటి ఏర్పాట్లను వీక్షించిన తరువాత ఇలా ప్రశ్నించెను. ఇంత పెద్ద మొత్తంలో వార్షిక సభ నిర్వహించుటకు కావలసిన ధనం మీకు ఎక్కడి నుండి సమకూరుతుంది?. అందుకు వారికి జమాఅత్ వ్యవస్థను గూర్చి, చందాల విధానమును గూర్చి తెలియజేయగా వారు ఈ విషయంలో ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. మరల ఇట్లనిరి. వార్షిక సభ మానవున్ని అంతర్గతముగా కడిగి, శుభ్రపరిచి తెలికగా చేయును. వీరు అహ్మదీయులు కారు. ముసల్మాను అంతకన్న కాదు. అయినా కూడ వారిట్లనిరి. ఈ వార్షిక సభలో పాల్గొన్నచో మానవులు అంతర్గతముగా శుభ్రపరుచబడెదరు. తెలికగా మారెదరు. ఏ విధముగానైతే బాల్యంలో పసి పిల్లలకు స్నానం చేయించునప్పుడు భయం వేయును. కాని వారికి స్నానం చేయించడం కూడ తప్పనిసరి. అదే పరిస్థితి మానవుడు వార్షిక సభలో పాల్గొనడం వలన చూడవచ్చును. నేను తెల్పినట్లుగా ఇలా వార్షిక సభల ద్వారా పరిశుభ్రం కావడం కూడ ఇతరులపై చాలా మంచి ప్రభావాన్ని చూపుతుంది.

అదే విధముగా హేంగ్రీ బృందము తరుపున వచ్చిన యమన్‌కు చెందిన ఒక వైద్యురాలు వఫా గారు కూడ పాల్గొనిరి. వీరు సభలో పాల్గొని చాలా ఉద్వేగమునకు గురి అయినారు. రెండవ రోజు మహిళలను ఉద్దేశించి నేను ప్రసంగించిన ఉపన్యాసమును వీరు ఆలకించిరి. ఆ తరువాత అతిథులను ఉద్దేశించి పురుషుల ప్రాంగణములో ప్రసంగించిన ప్రసంగమును విని వారిట్లనిరి. నేను మహిళల ప్రాంగణములోనే స్వేచ్ఛగా కూర్చోగలిగాను. కావున నన్ను తిరిగి మహిళల ప్రాంగణములోకి తీసుకవెళ్ళు ఏర్పాట్లు చేయమని వేడుకొనిరి. జామిఆను సందర్శించు సమయంలో వారు ఎంతో ఉత్సాహముతో గ్రంథాలయమును కూడ సందర్శించిరి. ఇస్లాంను గూర్చి తెలియజేయు ప్రారంభ పుస్తకాలను గూర్చి తెలుసుకొనిరి. బయటకు వచ్చిన తరువాత ఇట్లనిరి. ప్రతి సూక్తి సందర్భమును, సమయస్ఫూర్తిని కలిగి యున్నది. మరల జామిఆ భవనంపై గల సూక్తులను ఉద్దేశిస్తూ ఇట్లనిరి. ఈ సూక్తులను ఎంత చక్కగా సరైన చోట పొందుపర్చడం జరిగిందో చూడండి. ఆ సూక్తి ఇలా గలదు **వ అష్రఖతిల్ అర్జు బి నూరి రబ్బిహా** .

ఆ తరువాత మఖ్దోనియా బృందమును గూర్చి తెలిపెదను. జర్మని వార్షిక సభలో మఖ్దోనియా నుండి 83 మంది పాల్గొన్నారు. 50 మంది సభ్యులు ఒక బస్సు ద్వారా రెండు వేల కిలోమీటర్ల దూరమును 36 గంటలలో పూర్తి చేసి చేరుకొనిరి. మిగిలిన సభ్యులు ఇతర మాధ్యమాల ద్వారా సభలో పాల్గొన్నారు. ఆ బృంద సభ్యులలో 21 మంది అహ్మదీయులు కాగా, 29 మంది అహ్మదీయేతరులు. 14 మంది క్రైస్తవులు. వారిలో ఒక ముఖ్యపట్టణపు మేయర్ కూడ ఉన్నారు. నాలుగు టీ.వి చానెల్స్‌కు చెందిన ఆరుగురు పాత్రికేయులు కూడ ఉన్నారు. సభ మూడు రోజులు కార్యక్రమాలన్నింటిని రికార్డు చేసుకున్నారు. అనేక మంది అతిథులను ఇంటర్వ్యూ కూడ చేశారు. తమ తమ టీ.వి చానల్ కొరకు ఒక డాక్యూమెంటరీని సిద్దము చేయుదుమని కూడ వారు తెల్పిరి. సభలో ముగ్గురు ముసల్మాను ప్రొఫేసర్లు కూడ పాల్గొన్నారు. ఆ ముగ్గురు పరస్పరం స్నేహితులు. వారిలో ఒక ఐ.టి ప్రొఫేసర్ జిలాదేని గారిట్లు తమ అభిప్రాయమును వెల్లడించిరి. నన్ను ఈ వార్షిక సభకు ఆహ్వానించినందున నేను వార్షిక సభ నిర్వాహకులకు మరియు మఖ్దోనియాలోని అహ్మదీయులకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఇక్కడ ఇస్లాంకు చెందిన సరైన బోధనలు బోధించ బడుతున్నాయి గతంలో నేను జమాఅత్ అహ్మదియ్య మరియు వారి ఖలీఫాలను గూర్చి చదివినాను, విన్నాను. జమాఅత్‌కు వ్యతిరేకముగా కూడ చాలా విషయాలు విన్నాను. కాని ఇక్కడికి వచ్చిన తరువాత వాటన్నింటికి సమాధానం లభించినది. నేను జమాఅత్ అహ్మదియ్య ఖలీఫాను చూశాను. వారి ప్రసంగాలు విన్నాను. వారి ద్వారా చాలా విషయాలు నేర్చుకున్నాను. జమాఅత్ అహ్మదియ్య ఖలీఫా గారి ప్రసంగాల ద్వారా నేను చాలా ప్రభావితుడినైనాను. మరల ఇట్లనిరి. ఖలీఫా ప్రసంగాలు విన్న తరువాత ప్రపంచ ప్రజలు ఈ సందేశమును, వీరు సూచించిన విధముగా నడుచుకొందురని నా ప్రగాఢ విశ్వాసం. వీరు ప్రసంగాలు అల్లాహ్ జల్లా షాఅనహుతో ప్రారంభించడమైనది. నా నుండి కూడ మీ అందరికి శాంతి, సామరస్యలు చేకూరునుగాకా!.

లిథోవేనియా నుండి 50 మందితో కూడిన బృందము వచ్చెను. వారిలో 40 మంది జమాఅతేతర మిత్రులు. పది మంది అహ్మదీయులు. ఒక మహిళ ఇట్లనిరి. సభ జరుగుచున్నప్పుడు నేను జమాఅత్‌కు చెందిన ఒక సభ్యురాలినని భావించితిని. సమానత్వము, ఇతరుల సేవ గురించి ఈ సభ బోధించును. దాని ప్రత్యక్ష ఉదాహరణ ఈ సభలో కనిపించెను.

మరల లిథోవేనియాకు చెందిన జేరూని మాస్ గారిట్లు తెల్పిరి. నేను ఒక రచయితను. ఇస్లాంను గూర్చి తెలుసుకొనుటకు ఇక్కడి వచ్చాను. దేవుని ఏకత్వంను గూర్చి ఖలీఫాగారు బోధించిన విధానం నన్ను చాలా ప్రభావితున్ని చేసింది. మరల ఇట్లనిరి. ఖలీఫాగారిట్లనిరి. కేవలం ఆరాధనలకే పరిమితం కాకూడదు. దేవున్ని కూడ సంతోషపెట్టుటకు ప్రయత్నించాలి. ఈ వాక్యము నా మనస్సును గెలిచింది. నేను తిరిగి వెళ్ళిపోయి జమాఅత్‌ను గూర్చి పత్రికలలో వ్యాసములు వ్రాయుదును. నా సంచికలో ఒక సంచికను కేవలం జమాఅత్‌ను గూర్చి ప్రచురించెదను. ఒకవేళ నేను అలా చేసినచో నేను వ్యతిరేకతలను ఎదుర్కొవలసి ఉంటుందనే విషయం నాకు తెలియును. కాని నేను న్యాయానికి తోడుగా నిలువాలని భావిస్తున్నాను. ఇక్కడి వచ్చినందున నా మనస్సు చాలా ఆనందము, ఉత్సాహంతో పొంగిపోతుంది. జమాఅత్ కొరకు ఎన్నో ఉత్తమ ఆకాంక్షలను ఆశిస్తున్నాను.

తాజకిస్తాన్ నుండి ఒక జమాఅతేతర వ్యక్తి రహీమ్ గారిట్లనిరి. వీరు రాజకీయ నాయకులు. సభలో మొదటి సారి పాల్గొను అవకాశము నాకు లభించినది. అహ్మదియ్య జమాఅత్‌ను చాలా దగ్గరి నుండి గమనించే అవకాశము లభించినది. సేవకులందరి స్ఫూర్తి నా కొరకు ఆదర్శం. రాత్రింబవళ్లు పని చేయుచున్నారు. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాతో భేటి అయినప్పుడు నా మెదడులో ఉత్పన్నమగుచున్న అనేక ప్రశ్నలకు సమాధానము లభించినది. వారి వద్ద కూర్చుకున్నప్పుడు నేడు ఐఖ్యత కేవలం జమాఅత్ వద్దనే ఉన్నదనే భావన కలిగింది. నేటి కాలంలో ముసల్మానుల పరిస్థితులను గూర్చి వారు పరిపూర్ణ సమాధానమునిచ్చిరి. అట్టి సమాధానమునకు నేను ప్రభావితుడినైనాను. భవిష్యత్తులో జమాఅత్ అహ్మదియ్య ముస్లిం సమాజపు వర్గీయులందరిని ఏకం చేయుననే నమ్మకం నాలో కలిగింది. ఈ జమాఅత్ ఎంతో నిశ్చలత్వము గలది. నేను ఈ జల్సా మరియు ఖలీఫాగారిని కలిసిన





అనుభూతులను జీవితాంతం గుర్తుంచు కుంటాను.

తజకిస్తాన్‌కు చెందిన ఒక యూనివర్సిటి లెక్చరర్ ఇలా తెల్పిరి. జమాఅత్ అహ్మదియ్య వార్షిక సభ మరియు ఏర్పాట్లను చూసి నాకు చాలా ఆనందము కలిగినది. ఆతిథ్యం మరియు సహాయ సహకార దృశ్యాలు నేను జీవితంలో మొదటిసారి చూశాను. అహ్మదియ్య జమాఅత్‌కు ఇక్కడ చాలా స్వేచ్ఛ గలదు. మహిళలను ఉద్దేశించి ఖలీఫాగారు చేసిన ప్రసంగం నేటి కాలమునకు అనుగుణముగా గలదు. ప్రపంచీకులందరు వీటిని అనుసరించినచో ఎంత బాగుండును!. అహ్మదియ్య జమాఅత్ ఇమాంను మర్యాదపూర్వకముగా కలిసే అవకాశం నాకు లభించింది. వారికి ప్రతికా రంగం మరియు సమాజిక ఆవసరాల పట్ల చాలా అవగాహన గలదు. నేను కేవలం వారిని ఒక ఆధ్యాత్మిక నాయకుడిగానే భావించాను. నేను వారితో ముచ్చటించినప్పుడు అనేక విషయాలు తెలుసుకోగలిగాను. మీడియాయే ప్రపంచములో విద్వేషమును వ్యాపింపజేయుటలో ముందంజలో ఉన్నదని వారు సత్యాన్ని తెలిపారు. ఒకవేళ మీడియా కోరుకున్నచో శాంతియుత వాతవరణమును నెలకొల్పగలదు. అహ్మదియ్య జమాఅత్ మరియు ఖలీఫాగారిని గూర్చి నేను మంచి ఉద్దేశమును కలిగి ఉన్నాను.

సెనిగాల్ నుండి అమ్మూబూర్ అనే ఒక ప్రముఖ పట్టణ మేయర్ కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చిరి. వీరు సెనిగాల్‌లో గల మురిద్ అనే ఒక పెద్ద వర్గమునకు చెందిన నాయకుడి ప్రతినిధిగా మన జల్సాలో పాల్గొనిరి. వీరు అక్కడి వేదికపై నాకు ఒక బహుమానంను కూడ అందించిరి. వీరిట్లనిరి. నేను మా నాయకుడి బైఅత్ కూడ చేశాను. కాని ఇక్కడ చూసిన బైఅత్ దృశ్యంను నేను నా జీవితంలో ప్రపంచములో ఎక్కడ చూడలేదు. ఈ విషయమును వారు తెల్పుచున్నప్పుడు వారిలో ఒక ఉద్వేగమును చూశాము. వారి కన్నుల వెంట కన్నీరు కూడ కారసాగింది. మరల ఇట్లనెను. మాకు కూడ ఒక ఖలీఫా ఉన్నాడు. కాని ఖిలాఫత్ పట్ల ఇంత అభిమానమును నేను ఎక్కడ చూడలేదు. ఇలాంటి దృశ్యంను నేను గతంలో చూడలేదు, ఇలాంటి ఖిలాఫత్‌ను గూర్చి వినలేదు. అనుచరులు ఏ విధముగా తమ ప్రాణాలు అర్పించుటకు సిద్ధపడేవారో నాకు ఈ రోజు అర్థమైనది. నేను ఇక్కడి ప్రజల హృదయాలలో ఉన్న ఉత్సాహం, అభిమానంను చూడగా ఒకవేళ ఖలీఫా గారు ఒక సంకేతము ఇచ్చినచో అందరు ఆ ఆదేశమును పాటించుటకు వెనుకాడరని నేను భావించుచున్నాను. ఇలాంటి ప్రేమాభిమానాలను నేను ఎక్కడ చూడలేదు. మరల ఇట్లనిరి. మా వద్ద కూడ మూడు రోజులు సభలు జరుగుతుంటాయి. మా ఖలీఫా వచ్చినప్పుడు ఎవరు కూడ నిశబ్దముగా ఉండరు. కాని ఇక్కడికి మీ ఖలీఫా రాగానే అందరు మౌనంను పాటించారు. కేవలం వారి ప్రసంగాన్ని మాత్రమే వినుటకు వేచి ఉన్నారు. నేను ఇలాంటి దృశ్యంను ఏ ప్రపంచ నాయకుడి విషయంలో గాని ఏ ధార్మిక నాయకుని విషయంలో వారి అభిమానులలో చూడలేదు.

వార్షిక సభ మూడవ రోజు బైఅత్ కార్యక్రమము గలదు. అక్కడ క్రొత్తగా బైఅత్ చేయువారు 42 మంది గలరు. వారందరు బైఅత్ చేశారు. వారు 17 జాతులకు చెందినవారు.

అల్బానియా నుండి వచ్చిన ఒక మిత్రులు బర్ఖ్ గారిట్లనిరి. నేను అహ్మదియ్యత్‌నకు బద్ధ వ్యతిరేకిగా వుంటిని. నా సోదరుడు నా స్నేహితుడు అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. నా సోదరునికి అహ్మదియ్యత్ పట్ల ద్వేషము ఏర్పడాలని నేను తీవ్రంగా శ్రమించితిని. తుదకు ఇద్దరం దుఆ చేద్దాం, సత్యవంతుడు విజయము సాధించునని మేము నిర్ణయించుకొంటిమి. వరుసగా దుఆలు చేసిన తరువాత నేను తీసుకునే నిర్ణయము అసంపూర్తిగా వుండకూడదని మొదట వెళ్లి నా స్వంత కనులతో వార్షిక సభ చూడాలని, వర్తమాన ఖలీఫాను దర్శించాలని నిర్ణయించుకొంటిని. అందకే నేను గత సంవత్సరం సభలో పాల్గొన్నాను. కనుక నాకు కొంత మేరకు సంతృప్తి కలిగినది. అయినను కొంత కలత వుండెను. తుదకు నిర్ణయం తీసుకునే సమయం రానే వచ్చెను. నాకు వర్తమాన ఖలీఫా ముఖము కనిపించినది. నా చూపు పడగానే నా శత్రుత్వమంతా, అనుమానాలన్ని మటుమాయమైపోయెను. ఇక నిరాకరించుటకు నాకు అవకాశము లేనే లేదు. అందుకే సభ నుండి తిరిగి వచ్చిన తరువాత నేను బైఅత్ పత్రమును పూరించితిని. కాని ఈ సారి నేను స్వయముగా వచ్చాను. బైఅత్ చేయు భాగ్యము లభించినది. మరల వీరిట్లు తెల్పిరి. ఈ మధ్యకాలంలో నాకు మరొక సమస్య ఎదురైనది. నేను వివాహమాడవలసిన అమ్మాయి అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు సిద్దముగా లేకుండెను. కావున చాలా వరకు ప్రయత్నించి ఆమెను కూడ నా వెంట తీసుకవచ్చాను. నా కాబోయే భార్య మహిళల ప్రాంగణములో ఖలీఫా గారి ప్రసంగమును వినగానే అహ్మదియ్యత్‌ను స్వీకరించవలెనని నిర్ణయించుకున్నది. ఆపై నాతో ఇలా అన్నది. ఇంతగా ప్రేమించే, ఆధరించే ఒక ఖలీఫా ఈ జమాఅత్‌కు ఉన్నప్పుడు, ఒకే అస్థిత్వం ద్వారా మనకు అనేక శుభములు, లాభములు లభించుచున్నప్పుడు మనము ఇంకెందుకు ఆలస్యం చేయాలి. ఇకపై మేము అహ్మదీయులుగానే వివాహం చేసుకుంటాము.

జర్మని వార్షిక సభ యొక్క మీడియా కవరేజ్‌కు సంబంధించిన నివేధిక ఈ విధముగా గలదు. అంతర్జాతీయ మీడియా దృష్ట్యా రైటర్స్ వర్ల్డ్, యురోపియన్ న్యూస్ ఏజన్సీ, మిసిడోనియాకు చెందిన మూడు టీ.వి చానల్‌కు చెందిన ముగ్గురు ప్రాతికేయులు. లిథోనియా, ఇస్రాయీల్, మరియు ఇతర ప్రత్యక్ష ప్రసార వార్త ప్రతికల ప్రతినిధులు పాల్గొన్నారు. జాతియ స్థాయిలో జర్మనికి చెందిన నాలుగు ప్రముఖ టీ.వి చానల్స్ మరియు రెండు ప్రింట్ మీడియా, ఒక రేడియో సంస్థకు చెందిన ప్రతినిధులు కూడ పాల్గొన్నారు. వీరే గాకుండా జాతీయ స్థాయికి చెందిన వార్త సంస్థల ప్రతినిధులు, అదే విధముగా ప్రాంతీయ టీ.వి చానల్స్ రెండు రేడియో స్టేషన్స్‌లకు చెందినవారు, రెండు ప్రింట్ మీడియాకు చెందిన ప్రతినిధులు, మరొక వార్త పత్రిక ప్రతినిధి కూడ పాల్గొన్నాడు. మొత్తానికి జర్మని వార్షిక సభ మూడు రోజుల కార్యక్రమాలను అన్ని చానల్స్ ప్రసారం చేసాయి. నివేధిక ప్రకారం నాలుగు టీ.వి చానల్స్, రెండు రేడియో చానల్స్, 46 వార్త ప్రతికలు మరియు ఇతర మీడియా సంస్థల ద్వారా సుమారుగా ఆరు కోట్ల ఇరవైఎనమిది లక్షల యాభైఒక వేల ప్రజల వరకు జమాఅత్ సందేశం అందించడం జరిగింది. ఇవియే గాకుండా అనేక కథనాలు కూడ ప్రచురితమయ్యాయి.

బెల్జియం వార్షిక సభ యొక్క మీడియా కవరేజ్‌కు సంబంధించిన నివేధిక ఈ విధముగా గలదు. ఇక్కడ కూడ చాలా మంది తమ అభిప్రాయాలను తెలుపడం జరిగింది కాని వాటిని సరైన విధముగా పొందుపర్చలేదు. తరువాత మాజిద్ గారి నివేధికలో ప్రచురించబడును. కాని మొత్తానికి మీడియా కవరేజ్ విషయానికి వచ్చినచో బెల్జియం టీ.వి చానల్స్ మరియు మూడు వార్త పత్రికలు జల్సాను గూర్చి ప్రచురించాయి, ప్రసారం చేశాయి. వీటి ద్వారా 20లక్షల ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినట్లుగా ఒక అంచనా. బెల్జియం టీ.వి చానల్స్‌లో మరియు అక్కడి వార్త పత్రికలలో బెల్జియం వార్షిక సభను గూర్చి ప్రసారాలు చేయడం జరిగింది. జల్సా నిర్వహించు దిల్‌బేక్ ప్రాంతము ఏమి చిన్నది కాదు. ఆ ప్రాంతములో 36వేల మంది జనాభ గలదు. దానిని మధ్య రకపు నగరంగా చెప్పుకోవచ్చును. ప్రస్థుతం అది పట్టణంగా కూడ మారింది. గత పది సంవత్సరాలలో ఈ ప్రాంతము చాలా అభివృద్ధి చెందుతూ విస్తిరణంలో కూడ పెరిపోయినది. ప్రసారాలు జరుగుచున్న సమయంలో ఇక్కడ నాలుగు వేల మంది ముస్లింలు ఏకమైన విషయం మాకు తెలియదని కొందరు ఫోన్‌లు

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

కూడ చేశారు. వారి దృష్టిలో ఎక్కడైతే నాలుగు వేల మంది ముసల్మానులు ఏకమౌతారో అక్కడ అల్లరులు, అలజడులు చెలరెగును. హంగామా జరుగుతుందని భయం. కాని ఇక్కడ నాలుగు వేల మంది ఏకమైనను మాకు ఏ విధమైన సమస్య రాలేదని, ఎలాంటి అరుపులు వినిపించలేదని ఆశ్చర్యమును వ్యక్తం చేసిరి.

మరల ఎం.టి.ఏ ఆఫ్రికా ద్వారా ఆఫ్రికా దేశాలలో అనేక టీ.వి చానల్ జల్సా కార్యక్రమాలను ప్రసారం చేశాయి. రివ్యూయో ఆఫ్ రిలిజియన్స్ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఒక క్రొత్త కార్యక్రమమును నిర్వహించారు. ఆ కార్యక్రమము ద్వారా సుమారు 1.98 మిలియన్ ప్రజల వరకు జల్సా కార్యక్రమములు చేరుకున్నాయి. ప్రజల అభిప్రాయములు అనేకములుగా గలవు. పత్రికలు, మీడియా ద్వారా ప్రచారమైన వార్తలు కూడ ఇస్లాం యొక్క వాస్తవరూపాన్ని బహిర్గతము చేస్తున్నాయి. ప్రపంచానికి కూడ వాస్తవం తెలుస్తుంది. అల్లాహ్ తాలా ఈ జల్సాల ద్వారా శాశ్వతముగా నెలకొని యుండు పుణ్య ప్రభావాలను కల్పించుగాకా!. (ఆమీన్)

నమాజ్ తరువాత నేను కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటి జనాజ గౌ॥ సయ్యద్ హస్నాత్ అహ్మద్ (కెనడా) గారిది. వీరు 27 ఆగష్టు 2018న 92 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు హజ్రత్ డాక్టర్ సయ్యద్ షఫి అహ్మద్ మొహఖ్ఖిఖ్ దిల్లి మరియు సయ్యద ఖురైషా తాహిర్ సాహిబ అనగా షఫి అహ్మద్ గారి భార్య గార్ల కుమారుడు. జమాఅత్ విషయంలో చాలా శ్రద్ధ గలవారు, పుణ్యాత్ములు, స్వచ్ఛత గలవారు. గౌరవం గలవారు. వీరు వసియ్యత్ కూడ చేసినారు. వీరు 70వ దశాబ్దంలో కెనడాకు వచ్చిన వారిలో ప్రారంభీకులు. వీరు కెనడా మీడియాలో జాతీయ, రాష్ట్రీయ, ప్రాంతీయ స్థాయిలో అందరికి జమాఅత్‌ను గూర్చి పరిచయం చేసినారు. పాకిస్తాన్‌లో అహ్మదీయులపై జరుగుచున్న దౌర్జన్యాలకు వ్యతిరేకముగా ఒక నినాదమును ఎలుగెత్తెను. అన్ని రకాల మైనారిటీల వారి హక్కుల కొరకు చివరి క్షణం వరకు పోరాడుతూనే ఉండిరి. వీరు హ్యూమన్ రైట్స్ అండ్ రైట్స్‌రిలీజన్స్ స్థాపకులు. న్యూ కెనడా పత్రిక ప్రకాశకులు మరియు ఛీఫ్ ఎడిటర్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. చాలా పుస్తకాలను వీరు రచించారు. 1982లో వీరు కెనడా టీ.విలో రాజెర్జ్ చానల్‌లో ఎలాంటి పారితోషికం లేకుండానే జమాఅత్ కార్యక్రమాలను ప్రసారం చేయించడం ప్రారంభించారు. ప్రపంచములో మొదటిసారిగా డిసంబర్ 12వ తేది 1982న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల ఫోటోలు మరియు ఇస్లాం అహ్మదియ్యత్ కార్యక్రమాలు కెనడా టీ.వి చానల్‌లో ప్రసారమైయ్యాయి. 1985-86వ సంవత్సరములో అహ్మదియ్య గెజిట్ కెనడాకు సంపాదకులుగా వ్యవహరించిరి. మానవహక్కుల కొరకు కృషి చేసినందుకు కెనడా ప్రభుత్వం వారి పేరుపైన ఒక పోస్టల్ టికెట్‌ను విడుదల చేసింది. కెనడా ప్రభుత్వం మరియు వివిధ సంస్థలు వారికి చాలా బహుమానములు, కానుకలతో సత్కరించిరి. కెనడా జమాఅత్‌లో మూడు సార్లు జాతీయ స్థాయిలో సెక్రటరీ ఉమూరే ఖార్జగా సేవలందించిరి. 1988లో వీరు కెనడాలో ఆవాసం పొందు అహ్మదీయుల హక్కులను కాపాడుటకు 15 రోజులకు ఒకసారి న్యూ కెనడా పేరుతో ఒక పత్రికను ప్రచురించడం ప్రారంభించారు. నూతనముగా వచ్చే వారికి హక్కులు కల్పించడం జరిగింది. ఈ పత్రికలో వీరు అహ్మదీయ్య జమాఅత్ సిద్ధాంతాలు మరియు అహ్మదీయుల హక్కులను కాపాడు ఒక ధైర్యవంతులైన పాత్రికేయులుగా వ్యవహరించారు. అదే విధముగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను గూర్చి సంక్షిప్తముగా పరిచయం కూడ చేయడం జరిగింది. వాటిని సంక్షిప్తముగా సమకూర్చడం జరిగింది. ఇది కూడ వారి విజ్ఞానంనకు ఒక నిదర్శనం. అల్లాహ్ తాలా వీరికి ఉన్నత స్థాయిని అనుగ్రహించుగాకా!. కరుణా ప్రపూర్ణతో వ్యవహరించుగాకా!.

రెండవ జనాజ నమాజ్ ముబారక షౌకత్ గారిది. వీరు హాలండ్ మరియు ఇండోనేషియాలో ముబల్లిఘ్‌గా బాధ్యతలు చేపట్టిన హాఫిజ్ ఖుద్రతుల్లాహ్ గారి శ్రీమతి. సెప్టెంబర్ 8, న 94 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా అలైహి రాజివూన్. వీరు గౌ॥ బాబు అబ్దుల్ లతీఫ్ గారి కుమార్తే. వీరి వివాహం 1940వ సం॥లో జీవిత సమర్పితులు, ప్రారంభ ముబల్లిఘ్ అయినటు వంటి హాఫిజ్ ఖుద్రతుల్లాహ్ గారితో జరిగింది. వీరు సుమారు 53 సం॥ కలసి జీవించారు. హాఫిజ్ గారు ప్రచార మైదానములో ఉన్నందున, స్వదేశం నుండి బయట ఉన్నందున జమాఅత్ బాధ్యతలు నిర్వహిస్తున్నందున సుమారు 20 సం॥ వరకు వారి పిల్లల క్రమ శిక్షణ, విద్యా బాధ్యతలను వీరే నిర్వహించారు. ప్రారంభ కాలంలోని ముబల్లిఘ్‌ల భార్యలు కూడ చాల వరకు త్యాగాలు చేశారు. 15 నుండి 20 సంవత్సరాల వరకు తమ భర్తలతో దూరముగా ఉండేవారు. ఎంతో పుణ్యాత్మురాలు, మహాత్మురాలు, దుఆలు, ఆరాధనలు చేయువారు. పిల్లలకు పవిత్ర ఖుర్‌ఆన్ నేర్పించేవారు, అవసరమున్న వారికి సహాయం అందించు స్వచ్ఛత గల పుణ్యాత్మురాలు. తహాజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా సలుపేవారు. ధార్మిక సేవా కార్యక్రమాలలో సాధ్యమైనంత వరకు పాల్గొని సేవలందించేవారు. ఖిలాఫత్‌తో ఒక పటిష్ట అనుబంధమును ఏర్పర్చుకున్నవారు. ఉన్నత సుగుణాలు గలవారు. కేథలాన్ భాషలో జమాఅత్ ప్రచురించిన పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదంకు అయినా పూర్తి ఖర్చును వీరు మరియు హాఫిజ్ గారి కుటుంబ సభ్యుల వైపు నుండి చెల్లించిరి. ఇండోనేషియాలో కూడ ఒక మస్జిద్ నిర్మాణంనకు కావలసిన పూర్తి ఖర్చును కూడ వీరి కుటుంబసభ్యుల పరంగా చెల్లించు భాగ్యమును కూడ పొందినారు. వీరి జ్ఞాపకార్థం ఒక కుమారుడు అజీజుల్లాహ్, ముగ్గురు కుమార్తేలు గలరు. అల్లాహ్ తాలా వారందరికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించును గాకా!. వారి పట్ల క్షమా, కరుణా ప్రపూర్ణతో వ్యవహరించుగాకా!. వీరు అతవుల్ ముజీబ్ రాషిద్ గారి మామ గారి శ్రీమతి కూడ.

మూడవ జనాజ నమాజ్ చౌద్రి ఖాలిద్ సైపుల్లాహ్ నాయబ్ అమీర్ ఆస్ట్రేలీయా గారిది. వీరు సెప్టెంబర్ 16న 87 సం॥ వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వంశములో అహ్మదియ్యత్ వీరి తాతాగారైన చౌద్రి ముహమ్మద్ ఖాన్ గారు, నెంబర్ దార్, గుల్ మంజ్ ప్రాంతము, గుర్దాస్‌పూర్ జిల్లా వారి ద్వారా వ్యాపించినది. వీరి తాతా గారు 1890లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తాలపై బైఅత్ చేయు భాగ్యమును పొందినారు. చౌద్రి ముహమ్మద్ ఖాన్ గారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు స్వయముగా అహ్మదియ్య సందేశమును అందించిరి. చౌద్రి ఖాలిద్ సైపుల్లాహ్ గారు ఎక్కడ ఉద్యోగం చేసిన కూడ జమాఅత్‌కు సేవలందించేవారు. వాటిలో వీరు సదర్ స్టాండింగ్ కమిటి సద్‌సాల జూబ్లిగాకూడ బాధ్యతలు చేపట్టిరి. ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజీయ షోఅర దస్తూరి కమిటీకి కూడ సదర్‌గా వ్యవహరించిరి. ఫైసలాబాద్ జనరల్ సెక్రటరిగా కూడ బాధ్యతలు చేపట్టిరి. జమాఅత్ యొక్క ఆర్థిక శాఖ సెక్రటరిగా కూడ బాధ్యతలు చేపట్టిరి. అహ్మదియ్య ఇంజనీర్ అసోసియేషన్ కు కూడ సెక్రటరిగా ఉండిరి. సివిల్ లైన్ లాహోర్, తరబిలాకు సదర్‌గా కూడ ఉ ఒడిరి. బిన్ ఘాజి లిబియాకు సదర్ గాకూడ ఉండిరి. ఆస్ట్రేలియా అన్సారుల్లాకు సదర్‌గా, చివరిగా నాయిబ్ అమీర్ జమాఅత్ ఆస్ట్రేలియాగా కూడ సేవలందించిరి.

అల్లాహ్ తాలా వారందరికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించును గాకా!.


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్

9949356387
9949146660

Love for All Hatred for None

మస్రూర్ హోటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ


| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

(2వ పేజి తరువాత చదువుము.)

అంతేగాకా ప్లేగ్ వ్యాధి అనే ఈ దైవ సంకేత నిదర్శనము వలన ఈ జమాఅత్ చాలా అభివృద్ధి చెందును. ఈ మహత్యము కూడ కీర్తింపబడును. ఈ అభివృద్ధిని ఆశ్చర్యముతో చూచెదరు. నేను నుజూలే మసీహ్ అను పుస్తకములో వ్రాసినట్లుగా వ్యతిరేకులు అన్ని సందర్భాలలో ఓటమి పాలైనట్లుగా, ఒకవేళ ఈ భవిష్యవాణి ద్వారా అల్లాహ్ తఆలా ఈ జమాఅత్ మరియు ఇతర జమాఅత్‌ల మధ్య ఒక ప్రత్యేక వ్యత్యాసమును చూపించనిచో, నన్ను తిరస్కరించడం వారి హక్కు . ఇప్పటి వరకు వారు తిరస్కరించి కేవలం ఒక శాపమును కొనుగోలు చేశారు. ఉదా॥ ఆథమ్ 15 నెలల వ్యవధిలో మరణించలేదని పదే పదే అల్లరులు చేశారు. వాస్తవానికి అతడు ఒకవేళ సత్యము వైపు మ్రొగ్గు చూపినచో 15 నెలల వ్యవధిలో అతడు మరణించడని భవిష్యవాణి పదాలు ఎంతో స్పష్టముగా తెల్పుచున్నాయి. కావున వాగ్వివాదములు జరుగుచున్న నిండు సభలో, 70 మంది గౌరవనీయ సభ్యుల ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దజ్జాల్ అని ప్రకటించుటకు అతడు వెనుకాడెను. కేవలం అంతటితోనే ఆగకుండా అతడు 15 నెలల పాటు మౌనంను, భయంను ప్రదర్శిస్తూ తన తప్పిదమును అంగీకరించినట్లు ఋజువు చేసెను. ఈ భవిష్యవాణి చేయుటకు గల కారణం కూడ అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దజ్జాల్ అని ప్రకటించాడు. కావున అతడు తన తప్పిదమును స్వీకరించి పొందిన లాభము ఎంతనగా, అతడు 15 నెలల వ్యవధిలో కాకుండ తరువాత మరణించాడు. చివరికి మరణించాడు. ఇలా ఎందుకు జరిగినదనగా భవిష్యవాణి ప్రకారం ఇరుపక్షాల వారిలో ఎవరైతే తన అభిమతం పరంగా అసత్యవంతుడో అతడే ముందుగా మరణించును. కావున అతడు నా కన్న ముందుగానే మరణించాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా నాకు గోప్యముగా చెప్పిన విషయములు వాటి సమయానుకూలముగా పూర్తి గావించబడ్డాయి. అవన్నియు కలసి పది వేలకు పైగా ఉంటాయి. కాని నుజూలే మసీహ్‌లో ఉదాహరణ కొరకు కేవలం 150 సంకేతములనే సాక్షాధారాలతో పొందుపర్చడం జరిగింది. నేను చేసిన భవిష్యవాణి పూర్తిగానిది గాని లేదా రెండు భాగాలలో ఏదేని ఒక భాగం పూర్తిగానిది గాని లేదు. ఒకవేళ ఎవరైన అలాంటి భవిష్యవాణి కోసం అన్వేషిస్తూ, అన్వేషిస్తూ మరణించినను నా నోటి నుండి వెలువడిన ఫలాన భవిష్యవాణి పూర్తి గాకుండానే మిగిలిపోయినది అని ఎక్కడ చూపలేరు. అంతేగాని నిసిగ్గుగా, నిరాధారముతో ఏమైన ప్రచారం చేసుకొవచ్చు. నేను ఎంతో స్పష్టముగా వాగ్దానము చేయుచు తెల్పునదేమనగా, కొన్ని వేల భవిష్యవాణులు ఎంతో స్పష్టముగా బాహ్యముగానే పూర్తి గావించబడినవి. వాటికి కొన్ని లక్షల మంది సాక్షులు గలరు. వాటికి ఉదాహారణలను గత ప్రవక్తల కాలంలో ఒకవేళ చూసినచో కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండ మరే ప్రవక్త కాలంలో ఇందుకు ఉదాహరణ లభించదు. ఒకవేళ నా వ్యతిరేకులు ఈ విధానం ప్రకారంగా తిర్మాణించుకున్నచో వారికి ఎప్పుడో కనువిప్పు కలిగేది. ఒకవేళ ఈ ప్రపంచములో ఈ భవిష్యవాణులకు ఉదాహరణలను ప్రవేశపెట్టినచో వారికి నేను చాలా పెద్ద బహుమానములను బహుకరించే వాడిని. కేవలం ఈర్ష్యతో, అవివేకంతో ఫలాన భవిష్యవాణి పూర్తి కాలేదని ప్రచారం చేయడంను కేవలం దుష్టత్వము, దురభిప్రాయమని కాకుండా మేము ఏమనగలము. ఒకవేళ ఏదేని సమావేశంలో ఈ విషయంపై వారు సంభాషించినచో వారు వెంటనే తమ వాఖ్యలను వెనుకకు తీసుకోవలసి వచ్చేది. లేనిచో నిసిగ్గుడని పిలిపించుకోవలసి వచ్చేది. కొన్ని వేల భవిష్యవాణిలు ఉన్నవి ఉన్నట్లుగా పూర్తిగావడం, అవి పూర్తి అయినట్లుగా నేటికి కొన్ని వేల మంది సాక్షులుగా జీవించి ఉండడం ఇది చిన్న విషయం అనబడదు. ఒక రకముగా సర్వశక్తివంతుడైన అల్లాహ్‌ను దర్శింపజేయుట అనబడును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయంలో కాకుండా మరే ప్రవక్త సమయములోనైన ఇలా కొన్ని వేల భవిష్యవాణులను ప్రకటించినను అవి ప్రకాశించు సూర్యుని వలే పూర్తి అయినట్లుగా, అందుకు కొన్ని వేల మంది సాక్షులుగా ఉన్నట్లుగా ఎవరైనా, ఎక్కడైనా చూపగలరా?. నేను నిశ్చయముగా తెల్పునదేమనగా, ఈ కాలములో అల్లాహ్ తాలా ఎంతో సమీపముగా బహిర్గతమవుచున్నాడు. కొన్ని వేల రహాస్యములను అతడు తన భక్తునిపై బహిర్గత మొనర్చుచున్నాడు. ఈ కాలము వలే గత కాలములలో మనకు ఇలాంటి ఉదాహరణలు చాలా తక్కువగా కనిపించును. ఈ కాలములో దేవుడు తన రూపమును బహిర్గత మొనర్చుటను ప్రజలు అతి త్వరలో వీక్షించెదరు. ఫలితముగా అతడు ఆకాశము నుండి దిగి వచ్చునట్లుండును. అతడు చాలా కాలము వరకు తనకు తానే దాచుకున్నాడు. తిరస్కరించబడినను మౌనం వహించెను. కాని ఇకపై అతడు తెరచాటున ఉండాలనుకోవడం లేదు. ప్రపంచీకులు గతంలో తన తాతముత్తాలు చూడని ఒక వినాశన మూలలను చూసెదరు. ఇలా ఎందుకు జరుగుననగా భూమండలీకులు చెడిపోయారు. భూమ్యాకాశములను సృష్టించిన వానిపై ప్రజల విశ్వాసం కనుమరుగై పోయింది. పెదాలు అతని నామమును ఉచ్చరించుచున్నను, హృదయాలు మాత్రం పరధ్యానంలో ఉన్నవి. అందుకే అల్లాహ్ తాలా ఒక నూతన భూమ్యాకాశములను సృష్టించాలని తలిచెను. దాని అర్థం ఏమిటనగా, భూమండలం నిర్జీవముగా మారింది. అనగా ప్రజల హృదయాలు కఠినమైనవి. కనుక మరణించినట్లైనది. ఎందుకనగా దేవుని రూపం వారి నుండి కనుమరుగైనది. గత దైవ గ్రంథములన్నియు కేవలం గాథలుగా మిగిలిపోయినవి. అందుకే అల్లాహ్ తాలా ఒక నూతన భూమ్యాకాశములను సృష్టించాలని నిర్ణయించుకున్నాడు.

క్రొత్త ఆకాశమనగా ఏమిటి?. క్రొత్త నేల అనగా ఏమిటి?. ఒక క్రొత్త నేల అనగా అల్లాహ్ తాలా తన స్వహస్తాలతో సిద్దముచేసిన పవిత్ర హృదయాలు. వారు దేవుని ద్వారా బహిర్గతమగుదురు. దేవుడు కూడ వాటి ద్వార బహిర్గతమగును. మరియు నూతన ఆకాశమనగా, అతని దాసుని హస్తాల మీదుగా అతని ఆదేశానుసారము సంకేతములు బహిర్గతము కావడం.

ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

**జమాఅత్ సభ్యులు ఈ దుఆలను అధికముగా పఠించగలరు.**

సయ్యిదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ మొదటి రోజు అనగా దివి: ఆగష్టు 3, 2018న ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ క్రింది దుఆలను మరియు దురూద్ షరీఫ్‌లను అధికముగా పఠించమని జమాఅత్ సభ్యులకు సూచించడం జరిగింది.

(1) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اٰلِ اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ۔

**1) అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

(2) رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ اِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً ۚ اِنَّكَ اَنْتَ الْوَهَّابُ (آل عمران:9)

**2). రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

(3) رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ (آل عمران:148)

**3). రబ్బనా అఘ్ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (ఆలే ఇమ్రాన్:148)**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

(4) رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ

**4). రబ్బనా జలమ్‌నా అన్ ఫుసనా వ ఇన్ లమ్ తఘ్ఫిర్‌లనా వ తర్ హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్ (ఆరాఫ్: 24).**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము మా ప్రాణాలపై దౌర్జ్యము చేసుకున్నాము. ఒకవేళ నీవు మమ్ము క్షమించనిచో, మాపై కరునించనిచో మేము నష్టపోయేవార మగుదుము.

(5) رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ (البقرہ:202)

**5). రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖీనా అజా బన్నార్ . (బఖ్రాహ్: 202)**

అనువాదము: ఓ నా ప్రభువా! మాకు ఈ ప్రపంచములో మంచిని ప్రసాదించుము, పరలోకములో శ్రేష్టతను అందించుము. మమ్ము నరకాగ్ని నుండి కాపాడుము.

(6) اَللّٰهُمَّ اِنَّا نَجْعَلُكَ فِيْ نُحُوْرِهِمْ وَنَعُوْذُبِكَ مِنْ شُرُوْرِهِمْ

**6). అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహిం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము.

(7) رَبِّ كُلُّ شَيْءٍ خَادِمُكَ رَبِّ فَاحْفَظْنِيْ وَانْصُرْنِيْ وَارْحَمْنِيْ (الہامی دعا حضرت مسیح موعودؑ)

**7). రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని,వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యిద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2018 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

2. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

3. లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు ఉపశాఖలకు చెందిన స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.



## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْاَقَاوِيْلِ۔ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 18 OCT 2018 Issue No. 42
ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## హుదేబియా శాంతి ఒప్పందము:-

కందక యుద్ధము తరువాత రోజులలో ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సత్య స్వప్నమును చూసిరి. ఆ స్వప్నమును పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా దానిని భద్రపర్చెను.

لَقَدْ صَدَقَ اللّٰهُ رَسُوْلَهُ الرُّءْيَا بِالْحَقِّ ۚ
لَتَدْخُلُنَّ الْمَسْجِدَ الْحَرَامَ اِنْ شَآءَ
اللّٰهُ اٰمِنِيْنَ ۙ مُحَلِّقِيْنَ رُءُوْسَكُمْ وَ
مُقَصِّرِيْنَ ۙ لَا تَخَافُوْنَ ؕ فَعَلِمَ مَا لَمْ
تَعْلَمُوْا فَجَعَلَ مِنْ دُوْنِ ذٰلِكَ فَتْحًا
قَرِيْبًا ﴿۲۸﴾

అనగా నిశ్చయముగా అల్లాహ్ తమ ప్రవక్తకు (అతని) స్వప్నమును సత్యముతో పూర్తి చేసి చూపెను. అల్లాహ్ కోరినచో మీరు తప్పక పవిత్ర మస్జిద్ యందు తమ తల ముండనము చేయుచు, తల వెంట్రుకలు కత్తించుకొనుచు భయపడని స్థితిలో మీరు శాంతి యుతంగా ప్రవేశింతురు. కనుక మీరెరుగని దానిని అల్లాహ్ ఎరిగి యుండును. అందుకే అతడు ఆ స్వప్నము పూర్తి గాక ముందే మరొక విజయమును విధించి యున్నాడు. అది స్వప్నపు విజయానికి పునాదిగా నుండును. (ఫతహ్: 28)

నిజమునకు ఈ స్వప్నములో ఒప్పందము చేసకొని, శాంతి యుతముగా మక్కాను జయించు వార్తనివ్వబడి యుండెను. కాని బహుశా దీనికర్థము కాబా ప్రదక్షిణము చేయాలని అల్లాహ్ మమ్మ ఆదేశించాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భావించిరి. ఈ అవగాహన లోపంతోనే ఇట్టి విజయానికి పునాది పడవలసి యుండెనని అల్లాహ్ రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియజేయలేదు. కనుక హుజూర్ (స) తమ అనుచరులలో ఈ విషయమును ప్రకటించి, తమవెంట రావలసినదిగా వారిని కూడ ఆదేశించడమైనది. అంతేగాకా మనము కేవలం ప్రదక్షణము నిమిత్తం వెళ్ళుచున్నాము కావున శత్రవుకు కోసము తెప్పించేటు వంటి బల ప్రదర్శన లేదా వాఖ్యములు చేయకూడదని కూడ ఉపదేశించిరి. ఈ విధముగా క్రీ.శ 628 ఫిబ్రవరి అంతములో 15 వందల మంది సందర్శకులతో కలసి మక్కా వైపు పయనమైరి. ఈ ప్రదక్షణ కోసం వెళ్ళునట్టి బృందమునకు ముందు 20 మంది సైనికులతో కూడిన ఒక చిన్న కూటమి ముందు ముందుగా నడిచేది. తద్వారా ఒకవేళ శత్రువులు ముస్లిములకు నష్టము కలిగించాలని ఏదేని కుట్ర పన్నినచో సరైన సమయంలో విషయము తెలియును. ఒకవైపు మక్కా వారికి హుజూర్ (స) గారి ఈ సంకల్పము గురించి వార్త అందినది. వాస్తవానికి మక్కా ప్రదక్షణ కోసం వచ్చే వారిని అడ్డుకోవడం సరికాదని ధార్మికముగా అవిశ్వాసులు కూడ విశ్వసించేవారు. మరోవైపు మేము కేవలం కాబా ప్రదక్షణ కొరకు మాత్రమే వచ్చుచున్నామని, యుద్ధం గాని, ఏదేని జగడం గాని చేయు ఏ దురుద్దేశం మాకు లేదని ముస్లిములు సవివరముగా ప్రకటించినను అవిశ్వాసులు మక్కా నగరంను ఒక కోటలాగా మార్చివేసిరి.

అంతేగాకా చుట్టు ప్రక్కల జాతుల వారిని కూడ తమ సహాయము కొరకు పిలిపించుకొనిరి. వారు మక్కా సమీపంనకు చేరుకోగా హుజూర్ (స) నకు తెలిసినదేమనగా ఖురైష్ ప్రజలు చిరుత చర్మములు ధరించి తమ సతీమణులు, పిల్లలను వెంటబెట్టుకొని ఇట్లు ప్రమాణము చేసిరి. వారిని వెళ్ళనివ్వము. ఒక జాతి ప్రాణ త్యాగమునకు సిద్ధమైనప్పుడు ఆజాతి నాయకులు చిరుత చర్మములు ధరించుట అరబ్బుల ఆచారము. అనగా ఇప్పుడు వివేకముతో పని లేదు. ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రాణాలు అర్పించెదము. ఈ వార్త అందిన కొద్ది సమయంలోనే మక్కాకు చెందిన సైన్యపు మొదటి బృందము ముస్లిములను ఎదుర్కొనుటకు ఎదురు వచ్చెను. వారి ఈ చర్యల వలన ఖడ్గ బలముతో శత్రువును ఓడించి మాత్రమే ముందుకు వేళ్ళే పరిస్థితి ఏర్పడెను.

రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎట్టి పరిస్థితి ఎదురైనను యుద్ధము చేయకూడదనే నిర్ణయము ఇంతకు ముందే తీసుకొని యుండిరి. ఆరణ్య మార్గములు తెలిసిన ఒక తెలివైన మార్గదర్శిని వారు నియమించి అరణ్య ప్రాంతములో నుండి ముస్లిములను మక్కాకు చేర్చమని ఆదేశించిరి. అతడు హుజూర్ (స)ను మరియు వారి అనుచరులను అరణ్య మార్గమున మక్కాకు అతిసమీపంలో నున్న హుదైబియా ప్రాంతము వరకు చేర్చేను. ఇక్కడ హుజూర్ (స) ఒంటే మొండికేసి ముందుకు వెళ్ళుటకు నిరాకరించెను. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! మీ ఒంటే అలసిపోయినది. కావున దాని బదులు మీరు మరో ఒంటేపై కూర్చొగలరని మనవి చేయగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాదు కాదు ఇది అలసిపోలేదు. మనము ఇక్కడే ఆగిపోవాలని అల్లాహ్ కోరిక కావచ్చునని కావున నేను ఇక్కడే ఆగి మనకు హజ్ చేయు అనుమతినివ్వాలని నేను మక్కా వారిని కోరెదను. ఇందుకు వారు విధించిన ప్రతి నియమమును నేను ఒప్పుకొందునని వారు తెల్పిరి. అప్పటి వరకు మక్కా సైన్యము మక్కా నుండి చాలా దూరాన నిలిచి ముస్లిముల రాకకై నిరీక్షించుచుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోరినచో ఎటువంటి ప్రతిఘటణ లేకుండానే మక్కాలో ప్రవేశించేవారు. కాని మక్కా వారి అనుమతితోనే ప్రదక్షణము చేయుటకు ప్రయత్నించెదమని వారు నిర్ణయించి యుండిరి. మక్కావారు స్వయముగా యుద్ధమును ప్రారంభించినచో విధిలేని పరిస్థితిలోనే ఎదురించాలని వారు నిర్ణయించిరి. అందుకే వారు మక్కాకు చేరే దారిలో ఎటువంటి అడ్డంకులు లేకున్నను వారు హుదైబియా ప్రాంతములలో ఉండిపోయిరి. కొద్ది సమయంలోనే వారు హుదైబియా ప్రాంతములో బస చేసినట్లు మక్కా వారికి తెలిసెను. వారు తొందరగా వెనక్కి జరిగి మక్కా సమీపంలో వరసలో నిలిచిరి. ప్రప్రథమముగా వారితో మూట్లాడుటకు బుదేల్ నామము గల ఒక నాయకుడు పంపబడెను. అతడు హుజూర్ (స) వద్దకు వచ్చినప్పుడు నేను కేవలం హజ్ కొరకు మాత్రమే వచ్చితిని. కాని మక్కా వారు బలవంతము చేసినచో మేము యుద్ధము చేయవలసి వచ్చునని అతని హుజూర్ (స) తెల్పిరి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz